www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 8 | వెల రూ.5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 100 | శనివారం | 21 సెప్టెంబర్, 2024



# పవర్‌ఫుల్ హైడ్రా

## పూర్తి స్వేచ్ఛనిచ్చిన సర్కారు


## 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు

- రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- మూడు వర్సిటీలకు పేర్లు మారుస్తూ నిర్ణయం

### తెలంగాణ కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలిస్తూ తెలంగాణ కేబినేట్ నిర్ణయించింది. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై కేటాయించనున్నారు. 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని ఇవ్వాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరిగింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. చెరువులు, కుంటలతోపాటు ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకునేలా హైడ్రాకు అధికారాలు ఇవ్వనుంది. ఇంకో వైపు ఎన్నికల హామీ మేరకు రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇచ్చే అంశంపై మంత్రి వర్గం చర్చించింది. ఈ ఏడాది నుంచే సన్న వడ్లపై బోనస్ ఇవ్వాలని నిర్ణయించింది. దీంతోపాటు మూడు యూనివర్సిటీల పేర్లు మార్చుతూ నిర్ణయించింది. కోఠీ మ హిళా యూనివర్సిటీ పేరును చాకలి

మిగతా 2 లో



## హైడ్రా బుల్‌డోజర్లకు పెరిగిన స్పీడ్

- సుచిత్రలో నాలా ఆక్రమణ కూల్చివేత
- హుస్సేన్‌సాగర్ ఆక్రమణలపై తదుపరి దృష్టి
- హుస్సేన్‌సాగర్ చుట్టూ కట్టడాలపై ఫిర్యాదులు
- చట్టబద్ధంగానే జలవిహార్ : డైరెక్టర్

.. 2లో

## ఓటుకు నోటు కేసు బదిలీ కుదరదు

- సీఎం రేవంత్‌కు ఊరట
- ఊహాజనిత అంశాలతో పిటిషన్
- కేసు వివరాలను రేవంత్‌కు రిపోర్ట్ చేయొద్దు
- ఏసీబీకి సుప్రీం కోర్టు ఆదేశాలు

3 లో..





## కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం

- తెలంగాణలో రుణమాఫీ చేయలేకపోతోంది
- కర్నాటకలో వినాయకుడిని జీపెక్కించారు
- టుక్డే.. టుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోంది
- మహారాష్ట్ర వార్ధాలో మోడీ ఘాటు విమర్శలు

**ముంబయి:** కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం అని ప్రధాని నరేంద్రమోదీ ఘాటుగా విమర్శించారు. తెలం గాణలో రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చి రైతుల నుంచి తప్పించుకొని తిరుగుతోందని మండిపడ్డారు.

మిగతా 2 లో

## మల్లన్న సాగర్‌లోకి 21 టీఎంసీల నీళ్లు ఎట్ల వచ్చినయ్?

### కాళేశ్వరంపై సర్కారువి కట్టుకథలు : హరీశ్ రావు



**సిద్దిపేట, ప్రజానావ:** కాళేశ్వరం డిజైనింగ్ సరిగాలేదని, అందుకే మేడిగడ్డ బ్యారేజీ కుంగి పోయిందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ పార్టీనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి మండిపడ్డారు. నిండుకుండలా ఉన్న మల్లన్న సాగర్‌ను చూస్తుంటే తనకు కడుపు నిండిన అనుభూతి కలుగుతున్నదని ఆయన అన్నారు. మల్లన్న సాగర్ నిండుగా ఒక సముద్రంలా కనబడుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. కాళేశ్వరం కొట్టుకపోయిందని అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకపోతే మల్లన్న సాగర్‌లోకి 21 టీఎంసీల నీళ్లు ఎట్ల వచ్చినయని ఆయన ప్రశ్నించారు. కాగా మల్లన్నసాగర్ జలాశయాన్ని పార్టీ కార్యకర్తలతో కలసి పరిశీలించారు. అయితే అక్కడికి వెళ్లిన మాజీ మంత్రి హరీశ్‌రావును, ఇతర బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు.



## అమానుషం

- 90 ఏండ్ల వృద్ధురాలిపై ముగ్గురి లైంగికదాడి
- పరారీలో ఇద్దరు, మరో వ్యక్తిని చితకబాదిన స్థానికులు
- పోలీస్‌స్టేషన్‌లో అప్పగించిన గ్రామస్తులు

మిగతా 3 లో

# లడ్డూ కల్తీపై దుమారం

### కల్తీ నెయ్యి అంటూ కట్టుకథలు

3 లో..


- భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమా
- ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్నే కొనసాగించాం
- డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబు దిట్ట
- మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ ఆగ్రహం



### దోషులను వదిలేది లేదు

లడ్డూ ప్రసాదాన్ని సైతం జగన్ కల్తీ చేశారు

ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు



4 లో..



### ఇది క్షమించరాని నేరం.. సీబీఐ విచారణ జరగాలి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి

మిగతా 5 లో

**విజయవాడ, ప్రజానావ:** తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న వార్తలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్నది. జగన్ హయాం తీరుపై ఆగ్రహం వ్యక్తవుతున్నది. ఈ వ్యవహారం రోజురోజుకూ రాజుకుంటున్నది. కల్తీ లడ్డూపై ప్రతి ఒక్కరూ తీవ్రంగా మండిపడుతున్నారు. అల్ఫా సంస్థకు ఎందుకు ఇచ్చారని, సుప్రీం సుమోటోగా కేసు నమోదు చేయాలని తీవ్ర నిరసన వ్యక్తమవుతున్నది. కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులను వదిలేది లేదని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జంతువుల కొవ్వు క్షమించరాని నేరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆక్షేపించారు. సనాతన ధర్మ రక్షణకు బోర్డు అవసరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా కూడా మండిపడుతూ, పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎంను కోరారు. కాగా, ఈ విషయంపై మాజీ సీఎం జగన్‌స్పందిస్తూ, కల్తీ అంటూ బాబు కట్టుకథలు అల్లుతున్నారని మండిపడ్డారు.

- విచారణకు ఆదేశించిన ఏపీ సీఎం చంద్రబాబు
- నివేదిక ఇవ్వాలని సీఎంను కోరిన కేంద్ర ఆరోగ్య శాఖ
- కల్తీ జరిగిందని ఆలయ అధికారుల స్పష్టీకరణ
- కల్తీ అంటూ బాబు కట్టుకథలు అని జగన్ ఆరోపణ
- హైకోర్టుకు చేరిన కొవ్వు నెయ్యి వ్యవహారం
- ఆందోళనలో భక్తజనం

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# లడ్డూను అపవిత్రం చేసిన వారిపై దర్యాప్తు

**బీజేపీ సీనియర్ నేత మాధవి లత డిమాండ్**

**హైదరాబాద్, ప్రజానావ:** తిరుమల శ్రీవారి లడ్డూను అపవిత్రం చేసిన వారిపై దర్యాప్తు జరపాలని.. నిందితులను కఠినంగా శిక్షించాలని బీజేపీ సీనియర్ నేత మాధవి లత డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై మాధవి లత స్పందించారు. ఆమె శుక్రవారం మాట్లాడారు. తిరుపతి ప్రసాదం విషయంలో ఇలా జరగడంపై భావోద్వేగానికి గురయ్యారు. త్వరలో సీఎం చంద్రబాబును కలిసి మాట్లాడతానని ఆమె స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా హిందూ సమాజమంతా కదిలి రావాలని కోరారు. చంద్రబాబు హయాంలో ఈ విషయం బయట పడటం అభినందనీయం. పార్టీలు ఏవైనా కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదం అపవిత్రం కావడం అనేది గుండె తరుక్కుపోయేలా చేసింది. దీన్ని ఉద్యమంలా తీసుకొని హైందవ ధర్మాన్ని కాపాడటానికి టీటీడీని సందర్శిస్తాం. చంద్రబాబుకు త్వరలో నేను వ్యక్తిగతంగా లేఖ రాస్తా. అవకాశం ఉంటే ప్రధాని మోదీని, అమిత్ షాను కలిసి కారకులపై చర్యలు తీసుకోవాలని కోరతా. ఇది రాజకీయాలతో ముడిపెట్టి మాట్లాడే అంశం కాదని మాధవిలత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు కామెంట్స్ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్నాయి. తిరుపతికి సంబంధించిన ట్యాగ్‌లు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. ఈ వ్యవహారంపై జాతీయ, అంతర్జాతీయ మీడియాలోనూ కథనాలు వస్తున్నాయి. సీఎం జగన్ సర్కార్ నిర్లక్ష్యం, కావాలని చేసిన కుట్రే తిరుపతి లడ్డూలు అపవిత్రమవడానికి కారణమయ్యాయని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# పవర్‌ఫుల్ హైడ్రా


(మొదటిపేజీ తరువాయి)

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డి విశ్వవిద్యాల యం, టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్‌లూమ్స్ యూని వర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ యూని వర్సిటీగా మార్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ బాడీలు ఉన్నాయి. 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్‌లో విలీనం చేయాలన్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వరయంలో 12 మందితో కమిటీ ఏర్పాటు కానుంది. కమిటీ కన్వీనర్‌గా ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉంటారు. పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్‌పీఎల్‌కు కూడా వర్తించనుంది. మనోహరాబాద్‌లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. 8 వైద్య కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం చేయనున్నారు. 3వేలకు పైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించారు. ఖమ్మం జిల్లాలో 58 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం లభించింది. ములుగు జిల్లా ఏటూరునాగారం ఫైర్ స్టేషన్‌కు 34 మంది సిబ్బంది మంజూరు చేసినట్లు వెల్లడించారు. కోస్గి ఇంజినీరింగ్ కళాశాల, హకీంపేటలో జూనియర్ కళాశాల మంజూరు ఇచ్చారు. ఎస్ఎల్బీసీకి సంబంధించిన 4637 కోట్ల రూపాయల రివైజ్డ్ ఎస్టిమేట్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. సెప్టెంబర్ 2027 వరకు ఎస్ఎల్బీసీ పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభిస్తామన్నారు. ఎస్ఎల్బీసీ నుంచి ప్రతీ రోజు 4వేల క్యూసెక్కులు.. సంవత్సరానికి 30 టీఎంసీల నీళ్లు 4 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నారు. ఎస్ఎల్బీసీ పనులు తాను ఇరిగేషన్ మంత్రిగా ఉండగా పూర్తి కావడం ఎంతో ఆత్మ సంతృప్తినిస్తుందన్నారు. కాళేశ్వరం మీద లక్ష కోట్లు ఖర్చు పెడితే లక్ష ఎకరాలకు నీళ్లు రాలేదు. కానీ ఎస్ఎల్బీసీ పనులకు 4 వేల కోట్లు ఖర్చు చేస్తే 4 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నారు. 40 కిలోమీటర్ల పనుల్లో ఇంకా 9 కిలోమీటర్లు సొరంగం పూర్తి చేయాల్సి ఉందన్నారు. 20 నుంచి 30 నెలల్లో పనులు పూర్తి అవుతాయన్నారు. ఈ ఖరీఫ్ పంట నుంచే సన్న ధాన్యంకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. జనవరి నుంచి అన్ని రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు. నల్గొండ జిల్లా ప్రజలకు మంచి రోజని.. కేసీఆర్ అసెంబ్లీలో ఎస్ఎల్బీసీ గురించి వ్యంగ్యంగా మాట్లాడారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. శ్రీశైలంలో డెడ్ స్టోరేజ్ ఉన్న గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వొచ్చన్నారు. 24 నెలల్లో పనులు పూర్తి చేసేలా కంపెనీ ప్రతినిధులతో మంత్రులు చర్చించారన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యేలా తనను అమెరికా పంపి సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించేలా చేశారన్నారు. మిషన్ భగీరథలో నల్గొండ జిల్లాలో 4 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు.

# హైడ్రా బుల్‌డోజర్లకు పెరిగిన స్పీడ్

**హైదరాబాద్, ప్రజానావ:** నగరంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను కంటోన్మెంట్ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. రక్షణ శాఖ భూముల్లో నిర్మించినందునే వీటిని కూల్చివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంటోన్మెంట్ పరిధిలోని సుచిత్ర మార్గంలో నాలా ఫుట్‌పాత్‌ను ఆక్రమిస్తూ కొందరు దుకాణాలు నిర్మించారు. ఈ నిర్మాణాల వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందవుతోందని పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోలేదు. దీంతో బుల్డోజర్లతో రంగంలోకి దిగిన అధికారులు దుకాణాలను నేలమట్టం చేశారు. కాగా, హైదరాబాద్ నగరంలో నాలాలు, చెరువులను ఎంతటివారు ఆక్రమించినా వదిలేది లేదని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేసిన విషయం తెలిసిందే. ఇదే బాటలో కంటోన్మెంట్ కూడా అక్రమ కొట్టడాలపై చర్యలు ప్రారంభించడం గమనార్హం. ఇదిలావుంటే హుస్సేన్ సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేశారని, జలవిహార్ వ్యర్థాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే అంటూ వస్తున్న ఆరోపణలపై జలవిహార్ డ్కెరెక్టర్ విజయ్ ఆదిత్య రాజు స్పందించారు. శుక్రవారం వీరేడియాతో మాట్లాడుతూ.. జలవిహార్ పై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా తమకు 12.5 ఎకరాల స్థలానికి కేటాయించిందని.. అందులోనే వాటర్ పార్కును ఏర్పాటు చేశామని వెల్లడించారు. తమకు భూమిని కేటాయించిన తర్వాత కోర్టు కేసుతో ఆలస్యంగా 2007 నుంచి యాక్టివిటీ ప్రారంభించామని తెలిపారు. హెచ్ఎండీఏ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇక్కడ కార్యకాలపాలు జరుగుతుందని జలవిహార్ డ్కెరెక్టర్ పేర్కొన్నారు. మా కంపెనీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా కొంతమంది వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు.. ఇప్పుడు ఫిర్యాదు చేసిన వాళ్లకు కూడా పూర్తి వివరాలు తెలియకపోయి ఉండవచ్చు. వారు కూడా వచ్చి ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలన చేసుకోవచ్చు.. హైడ్రా ప్రభుత్వ విభాగం కాబట్టి వారు వచ్చి ఎలాంటి పరిశీలనలు చేసినా మేము పూర్తిగా సహకరిస్తాం.. ఇక్కడ ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను హుస్సేన్ సాగర్‌లో కలపడం లేదు. సీవేజ్ ట్రీట్మెంట్ చేసి వాటర్ బోర్డ్ లైన్ లో కలుపుతున్నాం. చెత్తను కూడా సరైన పద్ధతిలో డిస్పోస్ చేస్తూ వాటన్నింటికీ ఫీజులు చెల్లిస్తున్నాం.. ఇక్కడ జరిగిన నిర్మాణాలు కూడా హెచ్ఎండీఏ అనుమతుల మేరకు మాత్రమే చేపట్టాం. ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు లేవు అన్ని సక్రమంగా చెల్లిస్తున్నాం. మొదటి దశలో ఐదేళ్లు ఆలస్యం అయిన అంశం మాత్రమే పెండిరగ్లో ఉంది' అంటూ జలవిహార్ డ్కెరెక్టర్ విజయ్ ఆదిత్య రాజు స్పష్టం చేశారు. మరోవైపు హుస్సేన్ సాగర్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా బుల్డోజర్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన థ్రిల్ సిటీ, జలవిహార్ పై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. జలవిహార్‌ను కూల్చి వేయాలంటూ హైడ్రాకు సీపీఐ జాతీయ నేత, మాజీ ఎంపీ అజీజ్ పాషా ఫిర్యాదు చేశారు. హుస్సేన్‌సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టిన జలవిహార్ పై చర్యలు తీసుకోవాలంటు డిమాండ్‌లు భారీగా వినిపిస్తున్నాయి. జలవిహార్ ఆక్రమణకు సంబంధించిన పూర్తి వివరాలను హైడ్రా కమిషనర్‌కు సీపీఐ నేతలు అందజేశారు. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలో 12.5 ఎకరాల్లో జలవిహార్ ఏర్పాటు అయ్యింది. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి జలవిహార్ నిర్మాణాన్ని వ్యతిరికిస్తూ ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ కోర్టును ఆశ్రయించింది. 2007లో జలవిహార్ ప్రారంభమైంది. జలవిహార్‌కు అప్పటి ప్రభుత్వం 30 ఏళ్ళు లీజ్‌కు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. జలవిహార్‌లో వాటర్ పార్క్, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. సందర్శకుల ద్వారా వచ్చే డబ్బులు, ఫంక్షన్ హాల్స్ ద్వారా కోట్ల రూపాయలను జలవిహార్ అర్జిస్తోంది. జలవిహార్ వ్యర్థాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే వెళతాయి. జలవిహార్‌కు ఫిర్యాదుల వెల్లువెత్తిన నేపథ్యంగా హైడ్రా టార్గెట్‌గా నిలిచింది.

# సీఎం సహాయనిధికి విరాళాలు అందచేత



**హైదరాబాద్, ప్రజానావ:** వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. ఇబ్రహీంపట్నంనకు చెందిన శ్రీ ఇందు గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ వెంకట్ రావు 10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి ఇరవై ఐదు లక్షల చెక్కును భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసారు. అలాగే వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జిఆర్టి జ్యువెలర్స్ అధినేత జితేందర్ అందజేసారు.



# కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం

## తెలంగాణలో రుణమాఫీ చేయలేక పోతోంది

- కర్నాటకలో వినాయకుడిని జీపెక్కించారు
- టుక్డే..టుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోంది
- మహారాష్ట్ర వార్ధాలో మోడీ ఘాటు విమర్శలు

**ముంబయి:** కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం అని ప్రధాని నరేంద్ర మోదీ ఘాటుగా విమర్శించారు. తెలంగాణలో రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చి రైతుల నుంచి తప్పించుకొని తిరుగుతోందని మండిపడ్డారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతికరమైన కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజకుటుంబమే అని ప్రధాని తీవ్రంగా మండిపడ్డారు. అర్బన్ నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పుడున్నది గతంలోని కాంగ్రెస్ కాదని, ఆ పార్టీలో దేశభక్తి, స్ఫూర్తి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు. గణపతి ఉత్సవాలను కూడా ఆ పార్టీ వ్యతిరేకిస్తోందని మోదీ పునరుద్ఘాటించారు. నేటి కాంగ్రెస్ గణపతి పూజను కూడా అసహ్యించుకుంటోంది. స్వాతంత్య్ర పోరాట సమయంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ నాయకత్వంలో దేశ ఐక్యతను పెంచడానికి గణపతి ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజ లు కలిసి పాల్గొంటారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వినాయకుడి విగ్రహాన్ని పోలీసు జీపులో ఎక్కించి, అవమానించిన ఘటన మీ అందరికీ తెలుసు. ప్రజలు పూజించిన దేవుని విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో బంధించారు. ఈ విషయంపై కాంగ్రెస్ మిత్రపక్షాలు కూడా మౌనంగా ఉండడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. కాబట్టి మనమంతా ఏకమై కాంగ్రెస్ చేస్తున్న పాపాలకు తగిన బుద్ధి చెప్పాలని మోదీ అన్నారు. నేటి కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి చచ్చిపోయి, ద్వేషం అనే దెయ్యం ప్రవేశించిందని మోదీ దుయ్యబట్టారు. కర్ణాటక, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల్లోకి నెట్టేస్తోందని అన్నారు. విదేశాలకు వెళ్లి దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ భరతమాతను, దేశ సంస్కృతిని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# సొంత భూముల చుట్టూ ఆర్ఆర్ఆర్

- అక్రమాలకు తెరలేపిన సీఎం రేవంత్
- అలైన్ మెంట్ మార్పుతో భూదందాలకు తెర
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్, ప్రజానావ:** రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం అలైన్ మెంట్ మార్పుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూదందాలకు తెరతీస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. రైతుల నుంచి అక్రమంగా భూములు లాక్కుంటూ అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దీనిపై సీబీఐ విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రీజినల్ రింగ్ రోడ్ దక్షిణభాగం అలైన్ మెంట్ మార్పుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూదందాలకు తెరలేపుతోంది. కేంద్ర నిధులతో చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కేసీఆర్ ఒప్పించారు. ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం అలైన్ మెంట్ ఆమోదం పొందింది. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేదు. దక్షిణ భాగం అలైన్ మెంట్ కూడా గతంలోనే ఖరారు చేశారు. ఆమోదముద్ర పొందాల్సి ఉంది. స్వలాభం ఉందా లేదా అని కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది నెలల్లో చూసుకొంది. స్వలాభం కోసం రీజినల్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ మారుస్తూ పేదల భూముల్లో నుంచి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణ భాగం భూసేకరణ, రోడ్డు కోసం రాష్ట్రం రూ.2500 కోట్లు, కేంద్రం రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాలి. కాంగ్రెస్ నేతల భూములు ఉన్న వైపు అలైన్ మెంట్ మారుస్తున్నారు. సాగర్ రోడ్ లో గొల్లపల్లి గ్రామం నుంచి కర్మపల్లి గ్రామానికి 2కి.మి, శ్రీశైలం రోడ్డులో కాటన్ మిల్ నుండి అమన్ గల్ దాటి దాదాపు నాలుగు కిలోమీటర్లు దూరానికి మార్చారని అన్నారు. ఫోర్త్ సిటీ సౌలభ్యం కోసం అలైన్ మెంట్ మారుస్తున్నామంటూ ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారని ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఫోర్త్ సిటీ, పాత అలైన్ మెంట్ మధ్య దూరం 10 కిలో మీటర్లు ఉంటే కొత్త అలైన్ మెంట్ మధ్య దూరం 12 కిలో మీటర్లు అయిందన్నారు. అలైన్ మెంట్ మార్పుతో ఫోర్త్ సిటీకి దూరమైందన్నారు. అమన్ గల్ వద్ద 400 ఎకరాల కుందారం భూములను పేదలు సాగు చేసుకుంటున్నారు. రాజ వంశీయులతో బేరం చేసుకొని పేదలను వెల్లగొట్టి కాంగ్రెస్ నేతలు భూములు ఆక్రమిస్తున్నారు. అక్కడ బిగ్ బ్రదర్స్ పేర్లు చెబుతున్నారని ప్రశాంత్ రెడ్డి అన్నారు. జనవరి నుంచే పేద రైతుల నుంచి కబ్జా రద్దు ఒప్పందాలు చేసుకుంటూ భూములు లాక్కుంటున్నారు. కబ్జా రద్దు ఒప్పందం మొదటిసారి చూస్తున్నామన్నారు. అలైన్ మెంట్ మాటి కాంగ్రెస్ ఎమ్మెల్యే గ్రామం మీదుగా ఎలా వెళ్తోంది? మాడుగుల గ్రామం సీఎం బంధువులది, అక్కడ ఏం జరుగుతోంది? చేవెళ్ల మార్గంలో అంగడి చి÷-టటెంపల్లి నుంచి ఐదు కిలోమీటర్లు జరిగి మన్నెగూడ క్రాస్ రోడ్స్‌కు మార్చారని ఎమ్మెల్యే అన్నారు. మన్నె గూడ సమీపంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, మాజీ మంత్రి, కాంగ్రెస్ నేతల భూములు ఉన్నాయని ప్రజలు చెప్తున్నారు. బిగ్ బ్రదర్స్ భూములు సేకరించి పెట్టుకున్నారని అంటున్నారు. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో నాలుగు చోట్ల అలైన్ మెంట్ మార్చడం వెనకాల మతలబు ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల భూములు ఉన్న వైపు అలైన్ మెంట్ మారుస్తున్నారు. ఇందులో బిగ్ బ్రదర్స్ హస్తం ఉంది. మాడుగుల గ్రామం లో సీఎం బంధువుల భూములు ఉన్నాయి. ఎందుకోసం అలైన్ మెంట్ మారుస్తున్నారో స్పష్టంగా అర్థం అవుతోంది. అలైన్ మెంట్ మార్పు పై శ్వేత పత్రం విడుదల చేయాలి. మొదటి అలైన్ మెంట్‌తో ఎలాంటి గొడవ లేదు. ఇప్పుడు అందరూ ఇబ్బంది పడుతున్నారు. అలైన్ మెంట్ మారుస్తూ పోతే కేంద్రం ప్రాజెక్టు టేకప్ చేయకపోవచ్చు కూడా అని ప్రశాంత్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. కేంద్రం చేయకపోయినా సరే రోడ్డు మా భూముల గుండా పోవాల్సిందే అని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. తెలంగాణపై 12500 కోట్ల అప్పుల భారం వేసి, ప్రజల్ని అప్పుల ఊబిలోకి నెట్టైనా సరే ప్రపంచబ్యాంకు నిధులతో చేపట్టాలని భావిస్తున్నారని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కుట్రగేట్ అనే ప్రాంతంలో ఆఫీస్ ఏర్పాటు చేసుకొని మరి ఈ భూములు లాక్కునే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. పాత అలైన్ మెంట్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా జోక్యం చేసుకొని పేదలు, గిరిజనుల బాధలు అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మార్చాలని అనుకుంటే పూర్తి పారదర్శకంగా, పేదలకు మంచి పరిహారం ఇచ్చి చేయాలని డిమాండ్ చేశారు. అలైన్ మెంట్ మార్పు వ్యవహారంపై సీబీఐ విచారణ కోరాలన్నారు. సీబీఐ విచారణ చేయకపోతే కాంగ్రెస్, భాజపా ఒక్కటే అని భావించాల్సి వస్తుందని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.

# రాగల మూడ్రోజులు తెలంగాణకు వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లిలో వర్షాలు కురుస్తాయని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం పలుచోట్ల ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇవాళ కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్ సహా పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి.

# ప్రజావాణిలో 401 దరఖాస్తులు

**ఖైరతాబాద్, ప్రజానావ:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 401 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 116, విద్యుత్ శాఖ సింగరేణి కు సంబంధించి 51, ఎస్సీ సంక్షేమంకు సంబంధించి 46, పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 45, హోం శాఖ కు సంబంధించి 28 ఇతర శాఖలకు సంబంధించి 115 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై సీజే ధర్మాసనం విచారణ

**ఖైరతాబాద్, ప్రజానావ:** దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై శుక్రవారం సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ 160 ఎకరాలుగా పేర్కొనడంపై ప్రియతమ్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గత రికార్డుల ప్రకారం ఎఫ్‌టీఎల్ పరిధి 65 ఎకరాలుగా ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణను సోమవారానికి వాయిదా వేసిన సీజే ధర్మాసనం.. దీనిపై వివరణ ఇవ్వాలని రెవన్యూ, నీటిపారుదలశాఖ, హెచ్ఎండీఏకు నం నోటీసులు జారీ చేసింది.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శనివారం
21 సెప్టెంబర్ 2024


# 80 ఏళ్ల వృద్ధురాలిపై లైంగికదాడి



## మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం

**హైదరాబాద్, ప్రజానావ:** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఓ వృద్ధురాలిపై అత్యాచారం జరిగిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగుచూసింది. మేడ్చల్ మండలం బండ మాదారం గ్రామానికి చెందిన 80 ఏళ్ల వృద్ధురాలిపై అదే గ్రామానికి చెందిన వెంకట్రావ్ (36)తో పాటు మరో ఇద్దరు యువకులు గురువారం అత్యాచారానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు ఆ వృద్ధురాలిని వైద్య పరీక్షల నిమిత్తం 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి మరో ఇద్దరు యువకులు పరారీలో ఉండగా.. స్థానికులు ఓ వ్యక్తిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. పరారీలో ఉన్న ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. అదే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మేడ్చల్ పోలీసులు తెలిపారు.




## లచ్చిరెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ఉద్యోగ జేపీసీలోకి

# స్టేట్ ఎంప్లాయీస్ స్పౌజ్ ఫోరం

**ఖైరతాబాద్, ప్రజానావ:** తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న లచ్చిరెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ స్పౌజ్ ఫోరం చేరుతున్నట్టు తెలియజేసింది. లచ్చిరెడ్డి నాయకత్వంపై ఉన్న పూర్తి విశ్వాసం, ఆయన క్రియాశీల కార్య దక్షత తెలంగాణ ఉద్యోగ వర్గానికి మార్గనిర్దేశం చేయనుంది. ఉద్యోగుల హక్కుల పరిరక్షనకు తెలంగాణ ఎంప్లాయిస్ జాక్ మాత్రమే సరైన వేదిక అని నమ్మి ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పౌజ్ ఫోరం నాయకులు తెలియజేశారు.

**దంపతులైన ఉద్యోగుల హక్కుల కోసం..**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల్లో వేలాదిమంది దంపతులున్నారు. భర్త ఒకచోట పనిచేస్తుండగా, భార్య మరొక చోట విధుల్లో ఉన్నారు. దంపతులుగా ఉన్న ఉద్యోగుల హక్కులు, వాటి పరిరక్షణ, ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగ దంపతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డికి వివరించారు. అన్ని విషయాలను సావధానంగా విన్న ఆయన సానుకూలంగా స్పందించారు. దంపతులైన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, సత్వర పరిష్కారానికి తెలంగాణ ఎంప్లాయిస్ జాక్ వేదిక ద్వారా తనవంతు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్పౌజ్ ఫోరం సభ్యులు చైర్మన్ లచ్చిరెడ్డిని శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు కె.రామకృష్ణ, చంద్రకంటి శశిధర్, తెలంగాణ స్పౌజ్ ఫోరం స్టేట్ ప్రెసిడెంట్ ఎస్.వివేక్, జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ, రాష్ట్ర కోఆర్డినేటర్ సోమయ్య గారి నరేశ్, విజయ లక్ష్మి, వనజ, షహనాజ్ లతో పాటు పలు జిల్లాల నుంచి తరలివచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స.హ.చట్టం ప్రతీ పౌరుడి హక్కు

**ఖైరతాబాద్, ప్రజానావ:** ప్రజలే యజమానులుగా ప్రజలకు జవాబుదారీ తనంగా వహించాలని ప్రజాధికారులకు గుర్తు చేస్తూ ప్రతీ సామాన్యుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా ఏర్పాటయి చట్ట సభల్లో ఆమోదం పొందిన చట్టమే సమాచార హక్కు చట్టం. సమాచార హక్కు చట్టం 2005 అనేది అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యతగా భావించే చట్టం మాత్రమే కాదు ప్రశ్నించే ప్రతి పౌరుని హక్కు అని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ చట్టాన్ని సక్రమంగా అమలు జరగడానికి, పౌర సమాచార అధికారుల నిర్లక్ష్యానికి వారికీ శిక్షలు, జరిమానాలను విధించే విధంగా పొందుపరచడం జరిగిందన్నారు.

# ఓటుకు నోటు కేసు..
# బదిలీ కుదరదు

- ఊహాజనిత అంశాలతో పిటిషన్ దాఖలు
- కేసు వివరాలను రేవంత్‌కు రిపోర్ట్ చేయొద్దు
- ఏసీబీకి ఆదేశాలు ఇచ్చిన సుప్రీం ధర్మాసనం



**న్యూఢిల్లీ:** సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. అలాగే సీఎం రేవంత్‌కు ఊరట దక్కింది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ బదిలీ పిటిషన్‌పై విచారణను అత్యున్నత న్యాయస్థానం ఇవాళ ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సు ప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానించింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయ లేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరా లను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయ వద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హోం మంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరిం చింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్ట యింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. బెయిల్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆయన క్షమాపణలు చెప్పింది విదితమే. ఆ సందర్భంగా ప్రస్తావిస్తూ సుప్రీకోర్ట్ ఇవాళ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తమ తీర్పులపై అభి ప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని సుప్రీంకోర్ట్ పేర్కొంది. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని హితబోధ చేసింది.

# జానీ మాస్టర్‌కు
# 14 రోజుల రిమాండ్

- అత్యాచారం అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్ట్
- కోర్టు ఆదేశాలతో చంచల్‌గూడ జైలుకు తరలింపు



**హైదరాబాద్, ప్రజానావ:** జానీ మాస్టర్‌కు అక్టోబర్ 3 వరకు రిమాండ్ విధిస్తూ ఉప్పర్‌పల్లి కోర్ట్ తీర్పునిచ్చింది. మొత్తం 14 రోజులు రిమాండ్ విధిస్తున్నట్టు న్యాయస్థానం వెల్లడించింది. తన వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్న 21 ఏళ్ల యువతిపై జానీ మాస్టర్ అత్యాచారం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. అతని రిమాండ్ రిపోర్టులో అత్యాచరం చేసినట్లు ఒప్పుకున్నాడని తెలుస్తోంది. కోర్టు ఆదేశాలతో పోలీసులు ఆయనను చెంచలగూడ జైలుకు తరలించనున్నారని తెలుస్తోంది. జానీ మాస్టర్‌పై ఫోక్స్ యాక్ట్ కింద కేసు నమోదవడంతో రంగారెడ్డి జిల్లా కోర్టులో ఆయన తరఫు న్యాయవాది బెయిల్ పిటిషన్ వేయనున్నారని సమాచారం. జానీ మాస్టర్‌పై నమోదైన అత్యాచారం కేసులో దర్యాప్తు వేగం పుంజుకుంది. శుక్రవారం ఉదయం పోలీసులు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జాయ్ హాస్పిటల్లో వైద్య పరీక్షలు చేపించారు. అనంతరం ఆయనను రాజేంద్రనగర్ సీసీఎస్‌కు తరలించారు. అక్కడి నుంచి ఉప్పర్‌పల్లి కోర్టుకు తీసుకెళ్లి జడ్జి ముందు ప్రవేశపెట్టారు. గురువారం గోవాలో అరెస్ట్ చేసి హైదరాబాద్ తరలించారు. జానీని ప్రశ్నించేందుకు సమయం దొరక్కపోవడంతో పోలీసులు కస్టడీకి కోరే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. తన వద్ద అసిస్టెంట్ కొరియో గ్రాఫర్‌గా పనిచేసిన 21 ఏళ్ల యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డట్టు జానీ మాస్టర్ ఆరో పణలు ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు ఆయ నపై అత్యాచారం కేసు నమోదయింది. కేసు విషయం తెలుసుకొని ఆయన పరారయ్యారు. బెంగళూరు గుండా గోవా వెళ్లారు. రంగంలోకి దిగిన పోలీసులు గోవాలో ఉన్నట్టు ట్రాక్ చేసి అరెస్ట్ చేశారు. రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు గోవాలో గురువారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని.. హైదరాబాద్ తీసుకొచ్చారు. జానీ మాస్టర్‌పై ఈ నెల 15న రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో లైంగిక వేధింపులకు సంబంధించి జీరో ఎఫ్ఐఆర్ నమోదయింది. అదే రోజున నార్సింగ్ పోలీసులు మరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం బాధితురాలి వాంగ్మూలాన్ని సేకరించారు.

# సింగరేణి కార్మికులకు
# దసరా బోనస్

- రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటించిన ప్రభుత్వం
- ఒక్కొక్కరికి లక్షా 90వేల బోనస్ ప్రకటన
- ఒప్పంద కార్మికులకు 5వేల చొప్పున బోనస్
- వివరాలు వెల్లడించిన డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్, ప్రజానావ:** సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దసరా పండు గకు ముందుగానే సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే లాభాల్లో వాటా కూడా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సింగరేణిది కీలక పాత్ర అని.. లాభాల్లో వాటాను దసరా ముందు కార్మికులకు అందిస్తున్నామన్నారు. కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1.90 లక్షల చొప్పున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోనస్ ప్రకటించారు. దసరా ముందు లాభాల్లో వాటా పంచి కార్మికుల కుటుంబాల్లో ఆనందం చూడాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇందుకోసం రూ.796 కోట్లు కేటాయించామన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిపాదన మేరకు సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారు. సింగరేణి కార్మికులకు బోనస్ ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చింది. దాంతో సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటిస్తున్నాం. దసరా కంటే ముందుగానే సింగరేణిలో లాభాల వాటా పంచడం ద్వారా కార్మికుల కుటుంబాల్లో ఆనందాన్ని చూడాలనుకున్నాం అని అన్నారు. 2023-24 ఏడాదిలో సింగరేణికి రూ.4,701 కోట్లు లాభం వచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటిస్తున్నట్టు చెప్పారు. సగటున ఒక్కో కార్మికుడికి రూ.1.90లక్షలు బోనస్ వస్తుందన్నారు. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ఒప్పంద ఉద్యోగులకు కూడా ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. సింగరేణి లాభాల్లో 33 శాతం బోనస్‌గా ప్రకటించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది కంటే రూ.20వేలు అదనంగా బోనస్ ప్రకటించామని, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒప్పంద ఉద్యోగులకూ బోనస్ ఇస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటాను దసరా బోనస్ గా ప్రకటించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రూ.4,701 కోట్ల రూపాయల్లో రూ.796 కోట్లను సింగరేణి కార్మికులకు పంచుతున్నాం. ఒక్కొక్క సింగరేణి కార్మికుడికి 1 లక్షా 90వేలు బోనస్ ఇస్తున్నాం. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.6 వేలు ఇస్తాం. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వడం ఇదే మొదటి సారి. గత ఏడాది కంటే 20 వేలు అధికంగా బోనస్ ఇచ్చాం. సింగరేణి లాభాల్లో 33 శాతం వాటాను కార్మికులకు బోనస్‌గా అందిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు సైతం తమ వంతు పాత్ర పోషించారని వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులు ప్రభుత్వానికి తలమానికమని, సింగరేణి ఉత్పత్తిని పెంచుతూ ఇతర రాష్ట్రాలకు కూడా బొగ్గు ఎగుమతి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సింగరేణిని విస్తరిస్తూ కొంత పెట్టుబడి పెట్టే నిర్ణయాన్ని కూడా తీసుకున్నామన్నారు. సింగరేణిలో 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని.. తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా బోనస్ ఇస్తున్నామన్నారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేలు బోనస్ అందిస్తామన్నారు. లాభాలు కార్మికులకు పంచుతున్నామన్నారు. ఇదిలావుంటే వరద బాధితులను ఆదుకునేందుకు సింగరేణి ఉద్యోగులు పెద్ద మనసుతో ముందుకొచ్చారు. సింగరేణి కార్మికులు తమ ఒకరోజు వేతనం రూ.10.25 కోట్లను తెలంగాణ సీఎ సహాయనిధికి విరాళంగా ఇచ్చారు. దాంతోపాటు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సైతం రూ.2.50లక్షలను వరద బాధితుల కోసం విరాళం అందించారని తెలిసిందే.



# కల్తీ నెయ్యి అంటూ
# బాబు కట్టుకథలు

- ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్నే కొనసాగించాం
- డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబు దిట్ట
- మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ ఆగ్రహం

**హైదరాబాద్, ప్రజానావ:** తిరుమల ప్రసాదంలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పందించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఖండించారు. ఒక సీఎం ఇలా అబద్దాలు ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా? అని నిలదీశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన జగన్.. తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ జరిగినట్లు వంద రోజుల తరువాత ఎందుకు బయటకొచ్చిందని ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనే కల్తీ జరిగినట్లు తేలిందన్నారు. దశాబ్దాలుగా లడ్డూ తయారీ విధానంలో ఒకే పక్రియ కొనసాగుతోందన్నారు. 100 రోజుల పాలనలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేకపోయారని.. వారి వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి కొత్త వివాదాన్ని తెరమీదకు తీసుకువచ్చారని జగన్ ఆరోపించారు. లడ్డూ తయారీకి వాడే నెయ్యి కల్తీ అయ్యిందంటూ చంద్రబాబు చేసిన ఆరోపణలు కట్టుకథ అని అన్నారు. చంద్రబాబు హయాంలోనూ క్వాల్గి÷ అవ్వని నెయ్యిని రిజెక్ట్ చేశారని జగన్ గుర్తు చేశారు. నెయ్యిలో జంతు కొవ్వు కలిపారని చెప్పడం న్యాయమేనా? అని ప్రశ్నించారు. శాంపిల్స్ క్వాలిఫై అని రిపోర్ట్ వచ్చిన తరువాతే నెయ్యి ట్యాంకర్‌ను తిరుమలకు పంపిస్తారని జగన్ వివరించారు. ప్రతి విషయంలోనూ డైవర్షన్ పాలిటిక్సే కనిపిస్తున్నాయని కూటమి ప్రభుత్వం తీరుపై జగన్ విమర్శలు గుప్పించారు. నెయ్యి తెచ్చే ప్రతి ట్యాంకర్ గుర్తింపు సర్టిఫికెట్ తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. ప్రతి ట్యాంకు శాంపిళ్లను మూడుసార్లు టెస్ట్ చేస్తారని.. మూడు టెస్టులు పాసైతేనే ఆ సామాగ్రిని టీటీడీ అనుమతిస్తుందని జగన్ చెప్పారు. చంద్రబాబు జరగనిది జరిగినట్లు అబద్దాలు చెబుతున్నారని జగన్ విమర్శించారు. జులై 12న శాంపిల్స్ తీసుకున్నారని.. అప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడే ఉన్నారు కదా? అని జగన్ ప్రశ్నించారు. జులై 17న ఎన్‌డీడీబీ నెయ్యి శాంపిల్స్ పంపించారని..ఎన్‌డీడీబీ ఆ రిపోర్ట్‌ను జులై 23న అందజేసిందన్నారు. మరి జులై 23న రిపోర్ట్ వస్తే ఇప్పుడు చంద్రబాబు మాట్లాడడం ఏంటని జగన్ అన్నారు.

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

4

శనివారం

21 సెప్టెంబర్ 2024




రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన నేరేళ్ల బాధితులు శనివారం బీసీ, సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలు విన్న ముఖ్యమంత్రి నేరేళ్ల బాధితులకు అండగా ఉంటామని సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.

- ప్రజానావ, సిరిసిల్ల




## గురుకులాలను పట్టించుకోని ముఖ్యమంత్రి

- బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థికి పాముకాటు
- బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్

**ఇల్లంతకుంట, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి బీసీ వెల్ఫేర్ హాస్టల్లో ఆరో తరగతి విద్యార్థికి పాము కాటు వేయడంతో అస్వస్థతకు గురయ్యాడు. దీంతో వెంటనే విద్యార్థి రమావత్ రోహిత్ ను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్, ఎస్ టి సెల్ జిల్లా నాయకుడు అజ్మీర తిరుపతి నాయక్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్న గురుకులాల పరిస్థితి పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని, గురుకులాలను పట్టించుకున్న నాధుడే రాష్ట్రంలో కరువైపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖను చూసుకునే మంత్రి ఇంతవరకు లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కనీస సౌకర్యాలు కూడా లేవని అన్నారు. జగిత్యాల జిల్లాలో పాముకాటుకు గురై ఒక విద్యార్థి చనిపోగా, దుమాల ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఎలుకలు విద్యార్థులను కాటు వేసిన ఘటనలు మరువకముందే గాలిపెల్లి బీసీ వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థి పాముకాటుకు గురవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గురుకులాలలో సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు సయ్యద్ జుబేర్, బీఆర్ఎస్ యువ నాయకులు ములిగే ప్రమోద్ కుమార్, కొర్రి ఆశీర్వాదం, సిరికొండ నాగరాజు, కొర్రి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూకలమర్రిలో మండలస్థాయి క్రీడా పోటీలు

**వేములవాడ, ప్రజానావ:** వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో బాలబాలికలకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. శుక్రవారం క్రీడా పోటీలు ముగింపు సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల దాతగా కాంగ్రెస్ సీనియర్ నేత సంఘ స్వామి యాదవ్ వ్యవహరించారు. ఆటల్లో గెలుపొందిన విజేతలకు వారి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు అనేవి మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సూచించారు. ప్రతి ఒక్కరూ క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు.



పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం మాట్లాడుతూ జిల్లాస్థాయిలో విద్యార్థులు ఉత్తమప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో రాణించాలని క్రీడాకారులను కోరారు జాతీయ కబడ్డీ క్రీడాకారులు బొడ్డు రాములు, వకలబరణం శ్రీనివాస్, మండల ఎస్జీఎఫ్ కన్వీనర్ రమేశ్, కో కన్వీనర్ జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు హమీద్, రవీందర్ రావు, నాంపల్లి శ్రీనివాస్, అక్కనపల్లి దేవయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# లడ్డూ తయారీలో కల్తీపై దుమారం

- జగన్ హయాం తీరుపై సర్వత్రా ఆగ్రహం

**గుంటూరు, ప్రజానావ:** తిరుమల లడ్డూ ప్రసాదం వ్యవహారం మరింత రాజుకుంటుంది. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు, చేప నూనె వాడారంటూ ఏపీ ప్రభుత్వం సాక్ష్యాధారాలతో సహా నిరూపించడంతో వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నేతలపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. సాధారణ ప్రజలు మొదలుకొట్టి, హిందూ సంఘాల వరకూ గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడుతున్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీశారని, ఆలయ పవిత్రతను మంటగలిపారంటూ ఫ్యాన్ పార్టీ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై ఇప్పటికే ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్.. కేంద్ర హోంశాఖతోపాటు ఏపీ, ఉత్తర్ ప్రదేశ్ డీజీపీలకు ఫిర్యాదు చేశారు. మరోవైపు వైసీపీ హయాంలో టీటీడీ పాలకవర్గంలో పని చేసిన ఆ పార్టీ నేతలపై హిందూ సంఘాలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నాయి. తమ మనోభావాలతో ఆటలాడుకున్నారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. జగన్ ప్రభుత్వంలో ఈ దారుణాలు జరగడంతో అప్పటి టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డిపై హిందూ సంఘాల ప్రతినిధులు ధ్వజమెత్తుతున్నారు. ఇలాంటి దారుణ చర్యలకు పాల్పడి భక్తులను తీవ్ర ఆవేదనకు గురి చేశారంటూ గుంటూరు అరండల్ పేట పోలీసులకు వారిపై ఫిర్యాదు చేశారు. తిరుమల లడ్డూ అపవిత్రం చేసిన వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ..'టీటీడీ లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు ఉపయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మా మనోభావాలను గత వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని దారుణానికి పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలి. దీనికి బాధ్యులైన వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిపై చర్యలు తీసుకోవాలి. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి తెలియకుండా ఇది జరిగి ఉండదు. వేంకటేశ్వరస్వామికి అపరాధం చేసిన నేతలు గతంలో ఏమయ్యారో అందరికీ తెలుసు. తిరుపతి వెళ్లి స్వామివారి ముందు మోకాళ్లపై నిలబడి వైఎస్ జగన్ క్షమించమని వేడుకోవాలని అన్నారు. మరోవైపు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆత్మరక్షణలో పడ్డారు. వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ వచ్చిన వార్త దుమారాన్ని రేపుతోంది. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాజకీయ నేతలు, హిందువులు, స్వామి వారి భక్తులందరూ నాటి జగన్ ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఈ విషయానికి సంబంధించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు వెళ్లింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హిందువుల ఆత్మను హత్య చేశారని మండిపడ్డారు. హిందువుల నమ్మకాలను, విశ్వాసాలను, ఆలయం పవిత్రతను ఘోరంగా దెబ్బతీశారన్నారు. ఉద్దేశపూర్వకంగా, కావాలనే ఇలాంటి చర్యలకు జగన్ మోహన్ రెడ్డి పాల్పడ్డారని ఆరోపిస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖకు వినీత్ జిందాల్ ఫిర్యాదు చేశారు. పవిత్రమైన శ్రీవారి ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వు వినియోగంపై ఆయన స్పందించారు. కేంద్ర హోం శాఖతో పాటు ఏపీ, ఉత్తరప్రదేశ్ డీజీపీలకు ఈ వ్యవహారంపై న్యాయవాది ఫిర్యాదు చేశారు. జగన్ మోహన్ రెడ్డితో పాటు అప్పటి టీటీడీ పాలక వర్గం, జంతువుల కొవ్వు నెయ్యిని సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి

తక్షణ నివేదికకు ఏపీ సీఎం ఆదేశం



**అమరావతి, ప్రజానావ:** తిరుమల కల్తీ లడ్డూ వివాదం పెను దుమారాన్ని రేపుతోంది. తిరుమల కల్తీ లడ్డూపై ప్రతిఒక్కరు తీవ్రంగా ఖండిస్తున్నారు. శ్రీవారి లడ్డూ తయారీలో అపవిత్ర పదార్థాలు వినియోగించిన అంశంపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. అత్యంత పవిత్రమైన తిరుమలలో జరిగిన ఈ అపచారంపై ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తుతు న్న ఆందోళనలు, భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వ హించారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రులు ఆనం రామనా రాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థ సార థితో పాటు ఉన్నతాధికారులతో తిరుమల అంశం పై సీఎం సమీక్షించారు. లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై వెంటనే సమగ్ర నివేదిక ఇవ్వాలని తితిదే ఈవోను ముఖ్యమంత్రి ఆదేశించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్‌లతో చర్చించి చర్యలు తీసుకుంటామని సీఎం ప్రకటించారు. భక్తుల విశ్వాసాలు, ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని సీఎం చంద్ర బాబు అన్నారు. ఇదిలావుంటే తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఆరా తీశారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన నివేదిక ఇవ్వాలని కోరారు.

## అల్ఫా సంస్థకు ఎందుకు కంట్రాక్ట్ ఇచ్చారు

**అమరావతి, ప్రజానావ:** గత ప్రభుత్వంలో ఆలయాల్లో అపచార కార్యక్రమాలు జరిగాయని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు వ్యాఖ్యలు చేశారు. ఈవో ధర్మారెడ్డి పాలనలోనే కల్తీ నెయ్యి తిరుపతి ప్రసాదం తయారీలో వాడారన్నారు. ఆయన కల్తీ నెయ్యి ట్యాంకర్లను వెనక్కి పంపించానని చెప్పారని.. మరి ఆ సంస్థలను ఎందుకు బ్లాక్ లిస్ట్ లో పెట్టలేదని ప్రశ్నించారు. ప్రసాదం తయారీలో జరుగుతున్న తప్పుడు విధానాల వెనుక అంతర్జాతీయ క్రైస్త్రవుల హస్తం ఉందన్న అనుమానం కలుగుతోందన్నారు. ఆల్ఫా అనే సంస్థకు ఎందుకు కాంట్రాక్టు ఇచ్చారు... ఎంతకు ఇచ్చారు.. వంటి విషయాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. జగన్ ఇప్పటి వరకూ ధర్మపత్నితో కలిసి స్వామి వారిని దర్శించుకోలేదన్నారు. హిందువుల మనోభావాలతో ఎవరూ ఆడుకోవద్దని హెచ్చరించారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శక పాలన జరుగుతుందన్నారు. జగన్ వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. ఏపీని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతామని బీజేపీ నేత నాగోతు రమేష్ స్పష్టం చేశారు.

## సుప్రీం సుమోటోగా విచారించాలి

సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్

**న్యూఢిల్లీ:** గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూకు వాడే నెయ్యిలో జంతువుల నూనె వాడారంటూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారంరేపుతున్నాయి. దీనికి సంబంధించిన ల్యాబ్ రిపోర్ట్‌ను కూడా టీడీపీ వర్గాలు మీడియాకు రిలీజ్ చేశాయి. ఈ నేపథ్యంలో తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు సుమోటాగా విచారణ చేపట్టాలని సీపీఐ సీనియర్ నేత నారాయణ కోరారు. విచారణలో నిజానిజాలను నిగ్గుతేల్చాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమాలు నిజమే అన్నారు. అసలు, ఊరూపేరు లేని కంపెనీలకు తిరుమలకు సంబంధించి నెయ్యి టెండర్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... టీటీడీ లడ్డు ప్రసాదం కల్తీ అనేది అంతర్జాతీయంగా చర్చ జరుగుతోందన్నారు. ధర్మారెడ్డి అనే వాడు చాలా దుర్మార్గుడని వ్యాఖ్యలు చేశారు. ధర్మారెడ్డి ఐడీఎస్ అధికారి అయినప్పటికీ వైసీపీకి అనుకూలంగా పని చేశారని ఆరోపించారు. ఆయన టీటీడీ ఈవో అయినా కూడా.. వైసీపీ నేతగా వ్యవహరించారన్నారు. తిరుమల లడ్డూ వ్యవహారం కోట్లాదదిమంది భక్తుల సమస్య అని చెప్పుకొచ్చారు. లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు విచారణ చేయాలని.. కల్తీ నిజమా కాదో తేల్చాలన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా గత ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో వీలైనంత త్వరగా విచారణ జరపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లక్షల మంది రోజు టీటీడీకి వచ్చి లడ్డూ కొనుగోలు చేస్తారని అన్నారు. లడ్డూ తయారీకి వాడే నెయ్యి



పబ్లిక్ సెక్టర్‌లో ఉన్న డైరీకి ఇవ్వాలని.. ఊరు, పేర్లు లేని కంపెనీలకు ఇవ్వొద్దని సీపీఐ నేత నారాయణ పేర్కొన్నారు.




## హైకోర్టుకు చేరిన లడ్డూ వివాదం

జగన్‌పై దుష్ప్రచారం అంటూ పొన్నవోలు పటిషన్

కేంద్రహోంశాఖకు న్యాయవాది ఫిర్యాదు

**అమరావతి, ప్రజానావ:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదం హైకోర్టుకు చేరింది. శ్రీవారి లడ్డూ వ్యవహారంలో వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై దుష్ప్రచారం జరుగుతోందంటూ హైకోర్టును ఏపీ మాజీ అదనపు అడ్వొకేట్ జనరల్



పొన్నవోలు సుధాకర్ రెడ్డి ఆశ్రయించారు. ప్రసాదం తయారీకి జంతువుల కొవ్వు, చేప నూనె వాడారంటూ వైఎస్ జగన్‌పై జరుగుతున్న విష ప్రచారాన్ని ఆపేలా ఆదేశించాలని ఆయన హైకోర్టును కోరారు. దీనిపై వెంటనే కమిటీ వేసి విచారించాలని ఆయన ధర్మాసనాన్ని కోరారు. అయితే స్పందించిన హైకోర్టు ఇప్పుడు అత్యవసరంగా విచారణ చేయాల్సిన అవసరం లేదని, వచ్చే బుధవారం విచారణ చేపడతామని తెలిపింది. మరోవైపు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్ర హోంశాఖకు ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్ ఫిర్యాదు చేశారు. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు, చేప నూనె వాడి జగన్ హిందువుల మనోభావాలు దెబ్బతీశారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. వైసీపీ అధినేత తన చర్యలతో హిందువుల ఆత్మను హత్య చేశారని, వారి నమ్మకాలు, విశ్వాసాలను, తిరుమల ఆలయం పవిత్రతను ఘోరంగా మంటగలిపారని అన్నారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖతోపాటు ఏపీ, ఉత్తర్ ప్రదేశ్ డీజీపీలకు వినీత్ జిందాల్ ఫిర్యాదు చేశారు. వైసీపీ అధినేత జగన్‌తోపాటు అప్పటి టీటీడీ పాలకవర్గం, జంతువుల కొవ్వు నెయ్యిని సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి చర్యలకు జగన్ పాల్పడ్డారని, విచారణ చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫ్యాన్ పార్టీ అధినేతతోపాటు ఇందుకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై భారత న్యాయ సంహితలోని 152, 192, 196, 298, 353 సెక్షన్ల కింద వెంటనే కేసు నమోదు చేయాలని కోరారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద కూడా జగన్ మోహన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని న్యాయవాది వినీత్ జిందాల్ విజ్ఞప్తి చేశారు.

## ఈ పరిణామం బాధ కలిగిస్తోంది

- మాజీ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు



**తిరుమల, ప్రజానావ:** శ్రీవారి లడ్డూలో కొవ్వు నిజమేనని, నెయ్యి కల్తీ జరిగిన మాట వాస్తవమేనని నిర్ధారణ కావడం ప్రకంపనలు రేపుతోంది. భక్తులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. రగడ రాజేస్తున్న ఈ వ్యవహారంపై శ్రీవారి మాజీ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు తొలిసారి స్పందించారు. శ్రీవారి ఆలయంలో జరుగుతున్న పరిణామాలు బాధ కలిగిస్తున్నాయని అన్నారు. గత 3 రోజులుగా జరుగుతున్న పరిణామాలతో భక్తులు తీవ్ర ఆవేదనకు లోనయ్యార పేర్కొన్నారు. అన్నం పెట్టే దేవుడికి రుచిగా, సుచిగా నివేదనలు పెట్టాలి. నైవేద్యంలో కల్తీ జరగడం బాధాకరం. స్వామివారికి సరైన రీతిలో నివేదనలు జరగడం లేదు. ఇవన్నీ చూసే పాపం మనం చేశామా అని బాధ కలుగుతోంది. గతంలో చాలా సార్లు టీటీడీ ఛైర్మన్, ఈవో దృష్టికి తీసుకెళ్లాను. గత కొద్ది సంవత్సరాలుగా ఒంటరి పోరాటం చేస్తున్నాను. గత 5 సంవత్సరాలు తిరుమలలో మహాపాపం జరిగింది. నెయ్యిలో కొవ్వు పదార్థాలు కలవడం వల్ల అపచారం జరిగింది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో తిరుమలలో ప్రక్షాళన జరుగుతోందని రమణ దీక్షితులు అన్నారు. ప్రస్తుతం శుద్ధమైన ఆవు నెయ్యితో ప్రసాదాలు చెయ్యడం హర్షణీయం. ఆగమంపైన పట్టు ఉన్న వారికి స్వామివారి సేవ చేసే అవకాశాన్ని సీఎం కల్పించాలి. నెయ్యి కల్తీపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వంలో నన్ను హింసలు పెట్టారు. నాపైన పెట్టిన కేసులు ఎత్తి వేయాలి. పోటులో సంప్రోక్షణ చేసి లడ్డూ తయారీని పునః ప్రారంభించాలి. ప్రస్తుత ఆగమ కమిటీని ఉద్యోగులతో భర్తీ చేశారు. వాళ్లు ఎలాంటి నిర్ణయాలు అమలు చేయలేరు. ఆగమ సలహాదారులుగా ఇతర రాష్ట్రాల వారిని నియమించాలి. నన్ను ఆలయానికి దూరంగా పెట్టారని రమణ దీక్షితులు పేర్కొన్నారు. తన పరిధిలో ఎలాంటి అపచారం జరిగినా అధికారులు దృష్టికి తీసుకెళ్లానని, అర్చకుడిగా, భక్తుడిగా ఇది తన ధర్మమని ఆయన వ్యాఖ్యానించారు. కల్తీ నెయ్యితో చేసిన ప్రసాదాలను స్వామి వారికి నివేదించడం దురదృష్టకరమని రమణదీక్షితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్చకులపై అధికారులు ఒత్తిడి తెచ్చి స్వామి వారికి కైంకార్యాలు, నివేదనలు సరిగ్గా చేయనివ్వడంలేదని ఆయన మండిపడ్డారు. 'కొవిడ్ సమయం నుంచి స్వామి వారికి నివేదనలను తగ్గించారు. తిరిగి పాత దిట్టాన్ని పునరుద్ధరించలేదు. వందల సంవత్సరాల ఆచారాన్ని మార్చకూడదు. సేంద్రియ బియ్యంతో నివేదనలు సమర్పించడాన్ని శాస్త్రం ఒప్పుకోదు. నాకు అవకాశం ఇస్తే పాడైన అర్చక, అధికార వ్యవస్థల్లో మార్పులు తెస్తాను. సీఎం అవకాశం కల్పిస్తే ఆయనను కలిసి తిరుమలలో జరుగుతున్న అపచారాలను దృష్టికి తీసుకెళ్తాను. అన్నప్రసాదాలు భక్తులకు అందడం లేదు. నా పై బనాయించిన తప్పుడు కేసులు ఎత్తి వేస్తే తిరిగి స్వామివారి సేవ చెయ్యడానికి వస్తానని రమణ దీక్షితులు పేర్కొన్నారు.

# లడ్డూ తయారీ వార్తలు కలచి వేసాయి

**నిగ్గు తేల్చాలని చంద్రబాబును కోరా**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడువెల్లడి**



**హైదరాబాద్, ప్రజానావ:** తిరుమల శ్రీవారి ప్రసాదాల తయారీ విషయంలో వస్తున్న వార్తలు తనను ఎంతగానో కలచివేశాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఈ విషయంపై చంద్రబాబుతో ఫోన్లో మాట్లాడినట్టు వెంకయ్యనాయుడు 'ఎక్స్'లో పోస్టు చేశారు. తిరుమల శ్రీవారు కోట్లాది భక్తుల ఇలవేల్పు. ఆ స్వామి ప్రసాదం ప్రతి భక్తుడు ఎంతో పవిత్రంగా స్వీకరిస్తారు. వారి ఆత్మీయులకు కూడా శ్రీవారి ఆశీస్సులు ఈ ప్రసాదం ద్వారా లభించాలని, పంచటం మన ఆచారంగా వస్తోంది. ఇంతటి ఆధ్యాత్మిక విశిష్టత ఉన్న శ్రీవారి ప్రసాదం విషయంలో నాణ్యతతో పాటు పవిత్రత మరింత కీలకం. అలాంటి పవిత్రతకు భంగం కలిగించే చిన్నపాటి దోషమైనా క్షమార్హం కాదు. నిజానిజాలు నిగ్గుతేల్చి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సూచించా. ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని కోరా. అందుకు ఆయన సమ్మతించారని వెంకయ్య నాయుడు ట్వీట్ చేశారు.

## లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు

# క్షమించరాని నేరం

- సీబీఐ విచారణ జరగాలి
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, ప్రజానావ:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇది క్షమించరాని నేర మని.. దీనిపై సీబీఐ దర్యాప్తు జరిపించాల న్నా రు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై దుమారం చెలరేగిన వేళ.. సీఎం చంద్రబాబుకు బండి సంజయ్ లేఖ రాశారు. 'ఈ వ్యవహారం శ్రీవారి భక్త కోటిని, యావత్ ప్రపంచంలోని హిందుల మనోభావాలను తీవ్రంగా కలచి వేస్తోంది. తిరుమల పవిత్రతను దెబ్బతీశారని, అన్యమత ప్రచారం జరుగుతోందని గతంలో ఫిర్యాదులు వచ్చినా అప్పటి పాలకులు పట్టించుకోలేదు. ఎర్రచందనం కొల్లగొడుతూ ఏడు కొండలవాడిని రెండు కొండలకే పరిమితం చేశారని చెప్పినా స్పందించలేదు. జంతువుల కొవ్వును లడ్డూ ప్రసాదంలో వినియోగించారని మీరు చేసిన వ్యాఖ్యలతో కల్తీ నిజమేనని యావత్ హిందూ సమాజం భావిస్తోంది. ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించడం అత్యంత నీచం. దీన్ని హిందూ ధర్మంపై జరిగిన భారీ కుట్రగానే భావిస్తున్నాం. లడ్డూ ప్రాముఖ్యతను తగ్గించేందుకు తితిదేపై కోట్ల మంది భక్తులకు ఉన్న విశ్వాసాన్ని సడలించేందుకు ఈ కుట్ర చేశారు.. క్షమించరాని నేరానికి ఒడిగట్టారని అన్నారు. అన్య మతస్తులకు తితిదే పగ్గాలు అప్పగించడం, ఉద్యోగాల్లో అవకాశం కల్పించడం వల్లే ఈ దుస్థితి వచ్చింది. ఉన్నత స్థాయి వ్యక్తుల ప్రమేయం లేనిదే ఏళ్ల తరబడి ఈ కల్తీ దందా జరిగే అవకాశం లేదు. సీబీఐతో విచారణ జరిపిస్తేనే సమగ్ర దర్యాప్తు జరిగి వాస్తవాలు నిగ్గు తేలే అవకాశముంది. ఈ విషయంలో అంతిమ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజకీయ ప్రయోజనాలను పూర్తిగా పక్కన పెట్టి హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. తక్షణమే సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోండని చంద్రబాబును బండి సంజయ్ కోరారు.

# సనాతన ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు అవసరం

- తిరుమల వ్యవహారంపై పవన్ కళ్యాణ్ స్పందన
- లడ్డూ వ్యవహారంపై నాటి బోర్డు సమాధానం ఇవ్వాలని డిమాండ్



**అమరావతి, ప్రజానావ:** ఆలయాల్లో జరిగే అంశాల పర్యవేక్షణకు జాతీయ స్థాయిలో 'సనాతన ధర్మరక్షణ బోర్డు' ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. దీనిపై అన్ని వర్గాల వారితో జాతీయస్థాయిలో చర్చ జరగాలన్నారు. సనాతన ధర్మానికి ఏ రూపంలో ముప్పు వచ్చినా మనమంతా కలిసికట్టుగా నిర్మూలించాలని పేర్కొన్నారు. తిరుమల లడ్డూ వివాదంపై పవన్‌కల్యాణ్ స్పందించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఎక్స్'లో ఓ సంస్థ ఫిర్యాదు చేస్తూ పెట్టిన పోస్టుకు ఆయన సమాధానం ఇచ్చారు. ఈ అంశంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు. వైకాపా హయాంలో ఉన్న తితిదే బోర్డే ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు వినియోగించడం అందరి మనోభావాలనూ దెబ్బతీసిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో తితిదే మహాప్రసాదమైన లడ్డూల తయారీలో వినియోగించిన నెయ్యిలో పంది కొవ్వు, గొడ్డు కొవ్వు, చేప నూనె వంటివి కలగలసి ఉండొచ్చనే అనుమానాన్ని గుజరాత్‌కు చెందిన నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌డీడీబీ) కాఫ్ లిమిటెడ్ సంస్థ వ్యక్తం చేసినట్లు తెదేపా తెలిపింది. ఈ నెయ్యిలో పెద్ద ఎత్తున కల్తీ జరిగిందని, అందులో పాలకు సంబంధించినవి కాకుండా ఇతరత్రా కొవ్వులు (ఫారిన్ ఫ్యాట్స్) కలగలిసి ఉన్నట్లు ఆ పరీక్షల్లో వెల్లడైందని పేర్కొన్నారు.

## కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులను వదిలేది లేదు

### ఏపీ సీఎం చంద్రబాబు



**ఒంగోలు, ప్రజానావ:** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తప్పవంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తాజాగా మద్దిరాలపాడులో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకాలపై కన్నెర్ర జేశారు. ఎంతటి దారుణాలకు పాల్పడ్డారో ప్రజలకు వివరిస్తూనే.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోనని స్పష్టం చేశారు. నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూశాను. కానీ, జగన్ లాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు. 2019-2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి లాంటి వ్యక్తిని తాను ఇంతవరకు చూడలేదు.. చూడబోను. శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కూడా జగన్ కల్తీ చేశాడు. కల్తీ నెయ్యితో దేవుడికి నైవేద్యం పెట్టారు. శ్రీవారి ప్రసాదంలో ఇష్టానుసారం పదార్థాలు వాడారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. ఏమీ తెలియని ఎ1, ఎ2 నా పాలన గురించి మాట్లాడుతున్నారు. పాలన గురించి వీళ్లని అడిగి నేను తెలుసుకోవాలా? తప్పు చేయలేదు.. టెండర్ పిలిచానని జగన్ చెబుతున్నాడు. రూ. 320 కే కిలో నెయ్యి వస్తుందంటే ప్రభుత్వం ఆలోచించవద్దా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

## శ్రీవారి లడ్డూ ప్రసాదంలో

# కల్తీ నెయ్యి

### ఘటనపై కేంద్ర ప్రభుత్వం ఆరా నివేదిక ఇవ్వాని కోరని జేపీ నడ్డా

**న్యూఢిల్లీ:** తిరుమల శ్రీవారి మహా ప్రసాదం లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిపినట్లు వచ్చిన ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. తాజాగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా దీనిపై స్పందించారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను ఇవ్వాలని ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. దిల్లీలో జరిగిన కార్యక్రమంలో నడ్డా మాట్లాడుతూ నేను సీఎం చంద్రబాబుతో మాట్లాడాను. వారి వద్ద ఉన్న సమాచారాన్ని పంపించమని చెప్పాను. కేంద్రం ఈ విషయంలో రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొంటాం. ఇప్పటికి నివేదికే కోరాం అని తెలిపారు. తిరుమల ప్రసాదంలో కల్తీపై మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా స్పందించారు. ఇది ఏమాత్రం క్షమించరాని నేరమని ఆయన అభివర్ణించారు. అదే సమయంలో ఈ వ్యవహారంలో మత కోణం ఉంటుందనే అనుమానం వ్యక్తం చేశారు. బోర్డులో అన్యమతస్తుల కారణంగానే కల్తీ నెయ్యి సరఫరా అయిందన్నారు. తిరుమల ప్రసాదంలో కల్తీపై భాజపా సీనియర్ నేత ముక్తార్ అబ్బాస్ నఖ్వీ స్పందించారు. ఇది ప్రజల విశ్వాసంపై నేరుగా జరిగిన దాడి. వారి నమ్మకాన్ని వమ్ముచేయడమే. పక్కా ప్రణాళికతో జరిగిన కుట్ర ఇది. కేవలం వ్యాపార ప్రయోజనాల కోసం కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. దీనికి కారకులను కఠినంగా శిక్షించాలి. ఇది ఏమాత్రం క్షమించరాని నేరం అని వ్యాఖ్యానించారు. 'వైకాపా ప్రభుత్వంలో హయాంలో అపవిత్రంగా లడ్డూలు తయారు చేశారు. వాటిల్లో వినియోగించిన ముడిసరకులు నాణ్యమైనవి వాడకపోవడం ఒక ఎత్తు.. అపవిత్రమైనవి వాడటం మరో ఎత్తు. తితిదే పరీక్షలు చేయించగా ఈ విషయం నిర్ధారణయింది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం స్పష్టం చేశారు. తిరుమలలో ఇప్పటికే ఈ విషయంలో మార్పులు చేశామన్నారు. లడ్డూ తయారీలో నాణ్యమైన నెయ్యి వాడుతున్నామని.. దీంతో లడ్డూ నాణ్యత మెరుగుపడిందని చెప్పారు. దీన్ని మరింత మెరుగుపరుస్తామని, తిరుపతిని ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో నాసిరకం వస్తువులతో పాటు జంతువుల కొవ్వు వినియోగించారనే ఆరోపణలతో చెలరేగిన దుమారంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీ స్పందించారు. దిల్లీలో జరుగుతున్న గ్లోబల్ ఫుడ్ రెగ్యులేటరీస్ సమ్మిట్‌కు హాజరైన ఆయన.. ఈ అంశంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ' ఇది చాలా తీవ్రమైన విషయం. అందరినీ ఆందోళనకు గురిచేసే అంశం. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగాలి. ఆ తర్వాత తప్పు చేసినవారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

## కౌలు రైతులను

# నిండా ముంచారు

**వారికి ఇచ్చిన హామీలపై మాట తప్పారు**

**బీఆర్ఎస్ నేత కేటీఆర్ విమర్శలు**



**హైదరాబాద్, ప్రజానావ:** రైతులకు, కౌలురైతులకు ఇద్దరికీ రైతుభరోసా ఇస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఒట్టిదేనని తేలిపోయిందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇద్దరికీ ఇవ్వడం కుదరదని, ఎవరో ఒకరికి మాత్రమే రైతుభరోసా ఇస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుండబద్దలు కొట్టిన విషయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటకా బోడి మల్లన్న అన్నటుంది కాంగ్రెస్ పాలనా అని తీవ్రంగా విమర్శించారు. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు ఇప్పుడు. రైతు భరోసా, రుణమాఫీ పై ఎన్నికల వేల బీరాలు పలికి ముఖ్యమంత్రి ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాడని ధ్వజమెత్తారు కేటీఆర్. ఈజాగా రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతన్నలను అయోమయానికి గురిచేస్తున్నాయి. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని కుండా బద్దలు కొట్టాడు. కౌలు రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారు. నిన్న వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు. నేడు కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా..? అంటూ కాంగ్రెస్ సర్కార్‌ను కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిందేంటి..? చేస్తున్నదేంటి..? 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారు..? చేతకానప్పుడు హామీలు ఇవ్వడమెందుకు..? అధికారంలోకి రాగానే మాటతప్పడమెందుకు..? ఇది ముమ్మాటికీ మోసం.. నయవంచన.. తెలంగాణ రైతులు దేన్నైనా క్షమిస్తారు కానీ?నమ్మించి ద్రోహం చేస్తే ఎట్టిపరిస్థితుల్లో క్షమించరు. గద్దెనెక్కాక గొంతు కోసిన వారిని అస్సలు వదిలిపెట్టరు. ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

# చిరంజీవికి అక్కినేని అవార్డు

**అక్కినేని శతజయంతి వేడుకల్లో నాగార్జున ప్రకటన**



**హైదరాబాద్, ప్రజానావ:** 2024 గానూ ఏయన్నార్ జాతీయ అవార్డును చిరంజీవికి ఇవ్వనున్నట్టు నటుడు నాగార్జున ప్రకటించారు. అక్టోబరు 28న పురస్కారం ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. ఆ వేడుకకు బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు శత జయంతిని పురస్కరించుకుని ఆర్కే సినీ ప్లెక్స్‌లో నిర్వహించిన వేడుకలో నాగార్జున మాట్లాడారు. ఏయన్నార్ నవ్వుతూ తమకు జీవిత పాఠాలు నేర్పించారన్నారు. ఈ వేడుకలో అక్కినేని కుటుంబ సభ్యులు, దర్శకుడు రాఘవేంద్రరావు, నటుడు మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు. 'నాన్న పేరు తలచుకుంటే మాకు చిరునవ్వు వస్తుంది. ఆయన నటించిన చిత్రాలు మళ్లీ మీ ముందుకొస్తున్నాయి. నవంబరులో నిర్వహించనున్న 'ఇఫి' వేడుకలో నాన్న సినీ ప్రయాణంపై వీడియో ప్రదర్శించనున్నారు. నాన్నతో పాటు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీతలు రాజ్ కపూర్ తదితరులపైనా స్పెషల్ వీడియోలు క్రియేట్ చేస్తున్నారు. చాలామంది అభిమానులు రక్తదానం చేయడం, ఆశ్రమాల్లో వృద్ధులకు భోజనం పెట్టడం చాలా సంతోషంగా ఉంది. మీ ఆదరణ ఎప్పటికీ మర్చిపోలేనిది. అవార్డు ఇవ్వనున్నామని చిరంజీవికి చెప్పగానే ఆయన ఎమోషనల్ అయ్యారు. దీనికంటే పెద్ద అవార్డు లేదన్నారని పేర్కొన్నారు. అక్కినేని, తమ కుటుంబాలు వేరు కాదని రాఘవేంద్రరావు అన్నారు. హైదరాబాద్‌కు తలమానికమైన అన్నపూర్ణ స్టూడియోస్‌ను ఏర్పాటు చేసి ఎంతో మందికి ఏయన్నార్ ఉపాధినిచ్చారంటూ కొనియాడారు. నాగేశ్వరరావు- నాగార్జున కలిసి పనిచేయడం అదృష్టమంటూ.. 'శ్రీరామదాసు'లో తండ్రీకొడుకులు ఒకరికొకరు నమస్కారం చేసుకునే సన్నివేశం వెనుక అంతరార్థం వివరించారు. విద్యార్థి దశ నుంచే తాను ఏయన్నార్ అభిమానని మురళీ మోహన్ చెప్పారు. నాగేశ్వరరావు-సావిత్రి కలిసి నటించిన సినిమాలను ఫస్ట్ డే ఫస్ట్ షోతోపాటు నాలుగైదు సార్లయినా చూసేవాడినని నాటి రోజులు గుర్తు చేసుకున్నారు. అక్కినేని ఆటోగ్రాఫ్ తీసుకోగలనా అని అనుకున్నానని, అలాంటిది తనకు ఆయనతో కలిసి పలు సినిమాల్లో నటించే అవకాశం దక్కడం అదృష్టమన్నారు. ఏయన్నార్ శత జయంతిని పురస్కరించుకుని తపాలా శాఖ స్టాంప్ విడుదల చేసింది. వేడుకలో చీఫ్ పోస్ట్ మాస్టర్ ఇన్ జనరల్ డా. పీవీయస్ రెడ్డి ఆవిష్కరించారు. దివంగత దర్శకుడు బాపు గీసిన చిత్రంతో స్టాంప్‌ను తయారు చేశారు.

## సొంత మనుషులకు

# అమృత్ టెండర్లు

**నిజాలు నిగ్గు తేల్చాలన్న కేటీఆర్**

**కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి లేఖ**

**హైదరాబాద్, ప్రజానావ:** అమృత్ టెండర్ల అంశంలో అవినీతి జరిగిందంటూ ఆరోపిస్తూ కేంద్రానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు మనోహల్‌లాల్ కట్టర్,. టోచన్ సాహూలకు కేటీఆర్ లేఖ రాశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత బావమరిది సృజన్‌రెడ్డికి, తమ్ముడి కంపెనీలకు అర్హతలు లేకున్నా కాంట్రాక్టులు కట్టబెట్టారని కేటీఆర్ లేఖలో ప్రస్తావించారు. వందల కోట్ల రూపాయల కాంట్రాక్టులను అప్పనంగా దక్కించుకున్న సీఎం కుటుంబీకుల వ్యవహారంపైన నిజాలు నిగ్గు తేల్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గత తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో జరిగిన టెండర్ల తాలూకా సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తొక్కిపెడుతుందని ఆరోపించారు. అమృత్ పథకంలో జరిగిన ప్రతీ టెండర్, పనులు దక్కించుకున్న కంపెనీల వివరాలను బహిర్గతం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన ప్రతీ టెండర్‌ను సమీక్షించి, ఈ చీకటి టెండర్లను రద్దు చేయాలని కేంద్రాన్ని కోరారు. వెంటనే టెండర్ల తాలూకా ప్రతీ సమాచారాన్ని ప్రజల ముందు పారదర్శకంగా ఉంచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అర్హతలు లేకున్నా అమృత్ టెండర్లు దక్కించుకున్న కంపెనీలపైనా ఎంక్వయిరీ వేయాలన్నారు కేటీఆర్. ఆరు నెలలుగా ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేసినా, స్పష్టత ఇవ్వలేదని తెలంగాణ ప్రభుత్వ తీరుపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ స్పందించకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కేంద్రానికి కూడా భాగస్వామ్యం ఉందని ప్రజలు నమ్మాల్సి వస్తుందన్నారు.

# నెయ్యిలో కల్తీ ఉన్నట్లు గుర్తించాం

**కల్తీ నెయ్యిపై టీటీడీ ఈఓ శ్యామలరావు వివరణ**



**తిరుమల, ప్రజానావ:** తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూలో కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోన్న వేళ తితిదే ఈవో శ్యామలరావు స్పందించారు. శ్రీవారి లడ్డూ నాణ్యతపై కొంత కాలంగా ఫిర్యాదులు వస్తున్నాయి. నాణ్యతపై పోటు సిబ్బందితో మాట్లాడాను. వారు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. లడ్డూ నాణ్యతగా ఉండాలంటే.. నెయ్యి నాణ్యంగా ఉండాలని చెప్పారు. నెయ్యి నాసిరకంగా ఉందని గుత్తేదారుకు చెప్పాం. నెయ్యిలో నాణ్యతా లోపాన్ని నేను కూడా గమనించాను. నెయ్యి నాణ్యత నిర్ధారణకు తితిదేకు సొంత ప్రయోగశాల లేదు. నెయ్యి నాణ్యతపై అధికారులు గతంలో పరీక్షలు చేయలేదు. నాణ్యత నిర్ధరణ కోసం బయట ల్యాబ్స్‌పై ఆధారపడాల్సిన పరిస్థితి. రూ. 411కే కిలో నెయ్యి సరఫరా చేశారు. నాణ్యమైన నెయ్యిని అంత తక్కువ ధరకు సరఫరా చేయలేరు. మేం హెచ్చరించిన తర్వాత గుత్తేదారులు నాణ్యత పెంచారు అని ఈవో తెలిపారు. నాలుగు ట్యాంకర్లలో నెయ్యిని జులై 6న.. 10 ప్రయోగశాలలకు పంపాం. నెయ్యి నాణ్యత నిర్ధరణ కోసం ఎన్‌డీడీబీ ల్యాబ్‌కు పంపాం. ఎన్‌డీడీబీ చాలా ప్రముఖమైనది గుజరాత్‌లోని ఆనంద్‌లో ఉంది. ల్యాబ్ పరీక్షల్లో నెయ్యి నాణ్యత లేదని, భారీగా కల్తీ జరిగినట్టు నివేదికలు వచ్చాయి. వారంలో ల్యాబ్ నివేదికలు రెండు విభాగాలుగా ఇచ్చారు. నెయ్యి నాణ్యత 100 పాయింట్లకు బదులు 20 పాయింట్లే ఉంది. జంతువుల కొవ్వు నెయ్యిలో కలిసినట్టు ఎన్‌డీడీబీ తేల్చింది. తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగింది. నెయ్యి కల్తీ అయ్యిందని తేలిన వెంటనే చర్యలకు ఉపక్రమించాం. ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిటీ వేశాం. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుం టున్నాం. నెయ్యి కల్తీ పరీక్ష కోసం బయటకు పంపడం తితిదే చరిత్రలో ఇదే తొలిసారని ఈవో శ్యామలరావు చెప్పారు.





# నిత్యం సాధన చేయించాలి

## ఎల్లారెడ్డిపేట, అక్కపల్లి విద్యాలయాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజానావ, ఎల్లారెడ్డిపేట:** పాఠశాలల్లో ఆయా సబ్జెక్టులలోని పాఠ్యాంశాలపై విద్యార్థులతో నిత్యం సాధన చేయించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అక్కపల్లిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా విద్యాలయాల ఆవరణ, టీచర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. కట్టెల పొయ్యి పై ఆహార పదార్థాలను తయారు చేయవద్దని నిర్వాహకులకు సూచించారు. వెంటనే సిలిండర్, గ్యాస్ స్టవ్ సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులకు మ్యాథ్స్, ఇతర పాఠ్యాంశాల పై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, విద్యార్థులందరూ అన్ని సబ్జెక్టుల్లో రాణించేలా తీర్చిదిద్దాలని, చదవడం, రాయడం, ప్రశించే సామర్థ్యం వచ్చేలా సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పోటీ పరీక్షలలో విజయం సాధించేలా బోధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, తహసిల్దార్ రాం చంద్రం, ఎంపీడీఓ సత్తయ్య, ఆయా స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేస్తే ఊరుకోం

## ఐసీడీఎస్‌ను యథావిధిగా కొనసాగించాలి

## అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్

**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్:** ఐసీడీఎస్ ను నిర్వీర్యం చేస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్యా తండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో 3వ తరగతి వరకుపూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఐసీడీఎస్ ను యథావిధిగా స్వతంత్రంగా కొనసాగించాలని శుక్రవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఐసీడీఎస్‌పీడీ భాస్కర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ త్రివేణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసి పేద ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సేవలను దూరం చేయడంతో పాటు అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ ఉపాధికి తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏకపక్ష ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వనిత, సువర్ణ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# టైడ్స్ వార్షిక సమావేశానికి కలెక్టర్ హాజరు



**ప్రజానావ, సిరిసిల్ల :** తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సొసైటీ వార్షిక సమావేశాన్ని శుక్రవారం ఆ సంస్థలో నిర్వహించగా, చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా టైడ్స్ లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లావాదేవీలు, ఎంత మందికి శిక్షణ ఇచ్చారో వివరాలపై చర్చించారు. గత ఏడాది మొత్తం 3,772 మందికి శిక్షణ ఇచ్చామని టైడ్స్ ప్రిన్సిపాల్ తెలిపారు. 2024-25 ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టనున్న పనులపై అడిగి తెలుసుకున్నారు. అలాగే పది తీర్మానాలు ప్రవేశపెట్టగా, 8 ఆమోదించారు. ఈ సమావేశంలో టైడ్స్ ప్రిన్సిపాల్ దురై మురుగన్, సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దళారులకు పంట విక్రయించి మోసపోవద్దు

## అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి

**ప్రజానావ, ఆదిలాబాద్:** దళారులకు పంట విక్రయించి రైతులు మోసపోవద్దని ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామల దేవి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో సోయా పంట కొనుగోలు కేంద్రాల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సోయా క్వింటాలుకు రూ. 4892 క్వింటలుకు మద్దతు ధరతో జిల్లావ్యాప్తంగా 10 సోయా కొనుగోలు కేంద్రాలను గుర్తించారన్నారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు, జైనథ్, బేల, తాంసి, ఇచ్చోడ, బోథ్, ఇంద్రవెల్లి, హస్నాపూర్, నార్నూర్, నేరడిగొండ (నేరడిగొండ కొనుగోలు కేంద్రం మార్క్ ఫెడ్ ప్రధాన కార్యాలయం నుంచి ఆదేశాలు అనుగుణముగ) సన్నాహక ఏర్పాట్లను పూర్తి చేసి, ఈ నెల 25 నుంచి ప్రాథమిక సహకార సంఘాల ద్వారా మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. రైతులు తమ సోయా పంటను దళారులకు మద్దతు ధర కంటే తక్కువకు అమ్మి నష్టపోకుండా తమ పంటను బాగా ఆరా బెట్టించి, తేమ 12శాతం లోపల ఉండేలా, చెత్త, చెదారం లేకుండా శుభ్రపర్చి తమకు సంబంధించిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు. రైతులు ఈ విషయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సమతుల ఆహారం తీసుకోవాలి

## పోషణ్ మాస్ పై సమీక్ష సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజానావ,సిరిసిల్ల:** బాలికలు, గర్భిణులు, బాలింతలు సమతుల ఆహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పోషణ్ మాస్ పై జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ఎనిమియా నిర్ధారణ పరీక్షలపై ఆరా తీశారు. ఇప్పటివరకు ఎంతమందికి పరీక్ష చేశారో అనే వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం బాలికలు గర్భిణులు బాలింతలు కలిపి 34 వేల మంది ఉండగా, ఇప్పటివరకు 17, 820 మందికి పరీక్షలు చేశారని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. రక్త శాతం తక్కువ ఉన్న వారికి ఐరన్, క్యాల్షియం టాబ్లెట్లు ఇప్పించాలని, ఆకుకూరలు, బెల్లం ఖర్జూర తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.

### కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలి

ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో లబ్ధిదారులందరిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వారిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థలం ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో కిచెన్ గార్డెన్లో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. కూరగాయలు, ఆకుకూరల మొక్కలు పెట్టేలా చూడాలని సూచించారు. రక్తహీనత పోషకాహార లోపంతో ఎవరు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆహార పదార్థాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




ఉట్నూర్ మండలంలోని పిఎంఆర్సి భవనంలో శుక్రవారం నిర్వహించిన ప్రధానమంత్రి విశ్వకర్మ తొలి వార్షికోత్సవ వేడుకలలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా బొజ్జు పటేల్ మాట్లాడుతూ పిఎం విశ్వకర్మ పథకం చేతి, కుల వృత్తులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా ఐటిఐలను అప్ గ్రేడ్ చేస్తుందని, పదవ తరగతి చదివిన అనంతరం ఐటిఐ కళాశాలలో వివిధ రకాల కోర్సుల్లో చేరడం వల్ల , స్వయం ఉపాధితో పాటు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐటీడిఏ పిఓ, అదనపు కలెక్టర్ అధికారులతో కలసి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద శిక్షణ పొందిన చేతి వృత్తుల కళాకారులు తయారుచేసిన పనిముట్లు, గిరి వికాసం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా అధికార యంత్రాంగం, తదితరులు ఉన్నారు.

- ప్రజానావ, ఉట్నూర్

# కేంద్ర ప్రభుత్వం లేబర్ కార్డులను ప్రైవేటుపరం చేయొద్దు

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు




**ప్రజానావ, కోనరావుపేట:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం లేబర్ కార్డులను ప్రైవేటుపరం చేసే కుట్రలు చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం భవన నిర్మాణ కార్మిక సంఘము ఆధ్వర్యంలో లేబర్ కార్డుల సమస్యలపైన ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములుమండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996 లో లేబర్ కార్డుల జోవో అమలు అయిందని కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 6 లక్షల 20 వేలు, సహజ మరణంకు ఒక లక్ష ఇరవై వేలు,మ్యారేజ్,డెలివరికి ముప్పై ఐదు వేలు లాంటి బెనిఫిట్స్ పొందేలా లేబర్ కార్డులు రూపొందించడం జరిగిందని,కానీ బిజెపి ప్రభుత్వం లేబర్ కార్డులను ప్రయివేటు పరం చేసే కుట్రలు చేస్తోందని దీనిపై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేసి ప్రభుత్వ రంగంలోనే ఉండేలా చూడాలని అన్నారు. పెయింటింగ్ కార్మికులకు సంబంధించిన బెనిఫిట్స్ ఫైల్స్ వెంటనే క్లియర్ చేయాలని,నూతన కార్డుల కోసం ఆన్లైన్ విధానాన్ని పునరుద్ధరించాలని,ఆన్లైన్ ఓపెన్ కాక నెల రోజులుగా కార్మికులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం దీనిపైనే దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో సూతారి సంఘము పట్టణ కార్యదర్శి బొల్లే. బాబు,శ్రీనివాస్,రాజన్న,శెంకర్,శ్రీను,దేవయ్య కార్మిక సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..





# ఇంగ్లాండ్‌పై ఆస్ట్రేలియా విజయం

## హెడ్ అద్భుత సెంచరీ




**లీడ్స్:** ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ఆడుతోంది. 5 వన్డే సిరీస్ లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ టాస్ గెలిచి బ్యాటిం గ్ ఎంచుకుంది. ఇంగ్లండ్ బ్యాటింగ్, బౌలింగ్ బాగానే ఉన్నా ఎప్పటిలాగే ఇంగ్లండ్ విజయా నికి ఆస్ట్రేలియన్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ అడ్డుగోడలా నిలిచాడు. హెడ్ అద్భుత మైన స్టైల్‌లో సెంచరీ చేసి ఆస్ట్రేలియాకు విజయాన్ని అందించాడు. ఇక మొదట బ్యాటింగ్ మొదలుపెట్టిన ఇంగ్లండ్‌కు ఓపెనర్ బెన్ డకెట్ శుభారంభం అందించాడు. 91 బంతుల్లో 95 పరుగుల ఇన్నింగ్స్ ఆడి జట్టుకు శుభారంభం అందించాడు. విల్ జాక్వెస్ కూడా 56 బంతుల్లో 62 పరుగుల హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ సాధించి జట్టును ట్రాక్ లోకి తీసుకొచ్చాడు. ఈ కారణంగా ఇంగ్లాండ్ జట్టు 315 పరుగులు చేసింది. ఇక ఆస్ట్రేలియా బౌలర్లలో మార్నస్ లాబుషాగ్నే, స్పిన్నర్ ఆడమ్ జంపా చెరో 3 వికెట్లు తీశారు. ట్రావిస్ హెడ్ 2 వికెట్లు తీశాడు. ఇక దీని తర్వాత, హెడ్ బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు ఒక ఎండ్ నుంచి వికెట్లు పడిపోతూనే ఉన్నాయి. అయితే, ఇంగ్లండ్ బౌలర్లు ట్రావిస్ హెడ్ వికెట్ కోసం తహతహలాడారు. కేవలం 20 పరుగుల వద్ద ఇంగ్లండ్ తొలి వికెట్ దక్కించుకోగా, ఆస్ట్రేలియా 169 పరుగుల వద్ద ముగ్గురు బ్యాట్స్‌మెన్‌లను కోల్పోయింది. అయితే మరో ఎండ్ లో ట్రావిస్ హెడ్ నిలదొక్కుకున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లకు ట్రావిస్ హెడ్ బాగా పని పెట్టాడు. తొలుత యాభై పరుగులు చేసి, ఆ తర్వాత గేర్ మార్చి సెంచరీకి చేరుకున్నాడు. ఇక్కడితో హెడ్ ఆగలేదు.

చివరి వరకు ఉండి జట్టును విజయానికి చేరువ చేశాడు. హెడ్ 129 బంతుల్లో 20 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 154 పరుగులు అజేయంగా చేయగా, మరో ఎండ్‌లో లాబుషాగ్నే 77 పరుగులు చేశాడు. తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో విజయం సాధించిన ఆస్ట్రేలియా సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.





# బంగ్లాదేశ్ భరతం పట్టిన బుమ్రా

## చెపాక్ టెస్టులో పట్టుబిగించిన భారత్

### తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే బంగ్లాదేశ్ ఆలౌట్
### టీమిండియాకు 227 పరుగుల ఆధిక్యం

**చెన్నై:** బంగ్లాదేశ్‌తో చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 23 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. క్రీజులో శుభ్‌మన్ గిల్ (33), రిషబ్ పంత్ (12) ఉన్నారు. భారత్ 308 పరుగుల ఆధిక్యంలో ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయింది. యశస్వీ జైస్వాల్ (10), రోహిత్ శర్మ (5) పరుగులకే ఔటయ్యారు. ఆ తర్వాత విరాట్ కోహ్లీ (17) పరుగులు చేసి పెవిలియన్ బాట పట్టాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో నహీద్ రానా, టస్కిన్ అహ్మద్, మెహిదీ హసన్ మిరాజ్ తలో వికెట్ పడగొట్టారు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 376 పరుగులు చేసింది. కాగా.. బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే ఆలౌటైంది. దీంతో టీమిండియా 227 పరుగుల ఆధిక్యం లభించింది. ప్రస్తుతం భారత్ మొత్తం ఆధిక్యం 308 పరుగులు ఉంది. ఇంకా.. ఆటకు మూడు రోజుల సమయం ఉంది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో అశ్విన్ (113) సెంచరీతో చెలరేగాడు. ఆ తర్వాత.. రవీంద్ర జడేజా (86) పరుగులు చేశాడు. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (56) అర్ధశతకంతో రాణించాడు. రిషబ్ పంత్ (39) పరుగులు చేసి భారత్ ఆధిక్యాన్ని పెంచారు. అలాగే.. బౌలర్లలో బుమ్రా చెలరేగాడు. బంగ్లా ఆటగాళ్లకు చుక్కలు చూపించాడు. తన అద్భుత బౌలింగ్ తో 4 వికెట్లు పడగొట్టి స్కోరును కట్టడి చేశాడు.



## బంగ్లాదేశ్‌ను వణికించిన ఆకాశ్‌దీప్

**చెన్నై:** టీమిండియా వ్యూహం పనిచేసింది. స్పిన్ పిచ్‌ను పేస్ వికెట్‌గా మార్చి బంగ్లాదేశ్‌కు షాక్ ఇవ్వాలనుకున్న కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతం గంభీర్ స్ట్రాటజీ వర్కౌట్ అయింది. పేస్, స్వింగ్‌కు అనుకూలిస్తున్న చెన్నై వికెట్?పై బంగ్లా బ్యాటర్లకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారు భారత బౌలర్లు. ఒక్కో పరుగు చేయడానికి చెమటోడ్చేలా చేస్తున్నారు. ఒక బౌలర్ అయితే ఆ టీమ్ బ్యాటర్ల వెన్నులో వణుకు పుట్టిస్తున్నాడు. క్రీజులో నిలదొ క్కుకోవాలంటేనే భయపడేలా చేస్తున్నాడు. అతడే ఆకాశ్‌దీప్. అతడి దెబ్బకు బంగ్లా బ్యాటర్లు భయపడుతున్నారు. అద్భుతమైన పేస్, అనూహ్యమైన బౌన్స్, స్వింగ్‌తో అతడు వేస్తున్న డెలివరీస్ ఎదుర్కొనేందుకు ప్రత్యర్థి ఆటగాళ్లు వణికిపోతున్నారు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే బంగ్లాకు షాక్ ఇచ్చాడు ఆకాశ్‌దీప్. బంగ్లాదేశ్బ్యా టర్లు జస్‌ప్రీత్ బుమ్రా కోసం ప్రిపేర్ అయి వచ్చారు. అతడి స్పెల్‌ను దాటితే మిగతా వాళ్లను అలవోకగా ఎదుర్కొవచ్చని.. పరుగుల వరద పారించొచ్చని అనుకున్నారు. కానీ ఇంకో ఎండ్ నుంచి బౌలింగ్ స్టార్ట్ చేసిన ఆకాశ్‌దీప్ వాళ్లకు ఆ ఛాన్స్ ఇవ్వలేదు. నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లకు వణుకు పుట్టించాడు. ఆరంభంలోనే జాకీర్ ఖాన్ (3)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఫుల్ లెంగ్త్ డెలివరీతో అతడ్ని బీట్ చేసి బౌల్డ్ చేశాడు. ఆ తర్వాతి బంతికే మోమినుల్ హక్ (0)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఫుల్ లెంగ్త్‌లో పడి లోపలకు దూసుకొచ్చిన బంతిని ఆడలేకపోయాడు మోమినుల్. తొలి బంతికే ఔట్ అయి నిరాశతో క్రీజును వీడాడు. గంటకు 140 కిలోమీటర్లకు తగ్గని వేగం, స్వింగ్, బౌన్స్‌తో బంతులు సంధిస్తూ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు ఆకాశ్‌దీప్. దిగ్గజ పేసర్ మహ్మద్ షమి లేని లోటు కనపడకుండా చేశాడు ఆకాశ్?దీప్. అతడిలాగే మెరుపు వేగంతో బంతులు విసిరాడు. బ్యాటర్లను ఊరిస్తూ ఫుల్ లెంగ్త్ డెలివరీస్ వేశాడు. వికెట్లు తీయాలనే కసితో బౌలింగ్ చేశాడు. ఫస్ట్ స్పెల్‌లో 5 ఓవర్లలో 19 పరుగులు ఇచ్చి 2 కీలక వికెట్లు తీశాడు ఆకాశ్‌దీప్. ఆ తర్వాత బంగ్లా బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టసాగారు. పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా (3 వికెట్లు), స్పిన్నర్ రవీంద్ర జడేజా (2 వికెట్లు) ఆ టీమ్ పనిపట్టారు. దీంతో ఆకాశ్?దీప్ మళ్లీ బౌలింగ్ చేయాల్సిన అవసరం రాలేదు. ప్రస్తుతం బంగ్లాదేశ్ 8 వికెట్లకు 112 పరుగులతో ఉంది. ఆ టీమ్ స్కోరు 150 దాటడం కష్టంగానే ఉంది. ఈ ఇన్నింగ్స్‌లో హైలైట్‌గా నిలిచిన ఆకాశ్‌దీప్ బౌలింగ్ చూసిన అభిమానులు.. షమి వారసుడు దొరికేశాడని అంటున్నారు. ఇలాంటి బౌలర్లే మనకు కావాలని.. ఇన్నాళ్లూ ఎక్కడ ఉన్నావ్ బాస్ అని అడుగుతున్నారు. ఆకాశ్‌దీప్ ఇలాగే బౌలింగ్ చేస్తూ పోతే సిరాజ్ ప్లేస్‌కు ప్రమాదం పొంచి ఉందంటున్నారు.

## బుమ్రా బౌలింగ్‌లోనే అత్యుత్తమ బంతి..!

**చెన్నై:** జస్ప్రీత్ బుమ్రా బంగ్లాదేశ్ జట్టును గడగడలాడించాడు. తన డేంజరస్ స్పెల్‌తో బంగ్లా బ్యాటర్లను భయపెట్టాడు. దీంతో చెన్నైలో తన పేరుతో ఎన్నో రికార్డులను లిఖించున్నాడు. చెన్నై టెస్టు రెండో రోజు భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా బంగ్లా బ్యాటర్ల పాలిట కిల్లర్ బౌలింగ్‌తో ఇచ్చి పడేశాడు. బంగ్లాదేశ్ ఓపెనర్ షాద్‌మన్ ఇస్లామ్‌ను తన 'మ్యాజికల్ బాల్'తో క్లీన్ బౌల్డ్ చేసి టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా సంచలనం సృష్టించాడు. జస్ప్రీత్ బుమ్రా వేసిన ఈ మ్యాజికల్ బాల్ సోషల్ మీడియాలో చర్చనీయాంశమైం ది. 2 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో షాద్‌మన్ ఇస్లామ్ పెవిలియన్ దారి చూపించాడు. జస్ప్రీత్ బుమ్రా వేసిన ఈ బంతికి షద్మాన్ ఇస్లాం వద్ద సమాధా నం లేదు. జస్ప్రీత్ బుమ్రా ఈ బంతి ఆఫ్ స్టంప్‌ను పడేసింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జస్‌ప్రీత్ బుమ్రా వేసిన ఈ బాల్‌ను చూస్తే, ఇది శతాబ్దపు అత్యుత్తమ బంతి అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. వాస్తవానికి, బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా మొదటి ఓవర్‌లోనే బౌలింగ్ చేయడానికి వచ్చాడు. ఆపై షాద్‌మన్ ఇస్లాం స్ట్రైక్‌లో ఉన్నాడు. తొలి ఓవర్‌లో జస్ప్రీత్ బుమ్రా వేసిన తొలి 5 బంతుల్లో షాద్‌మన్ ఇస్లాం 2 పరుగులు మాత్రమే చేశాడు. ఆ తర్వాత, జస్ప్రీత్ బుమ్రా ఆరో బంతికి చేసిన పని సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. ప్రస్తుతం కెప్టెన్ రోహిత్ శర్మ వద్ద జస్ప్రీత్ బుమ్రా అత్యంత ప్రాణాంతకమైన ఆయుధంగా మారాడు. ఈ శక్తివంతమైన బౌలర్ అంతర్జాతీయ క్రికెట్‌లో 399 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్ విన్నింగ్ బౌలర్




ఉండటంతో టీమ్ ఇండియా బలం రెట్టింపయింది. జస్ప్రీత్ బుమ్రాతో పోటీపడే బౌలర్ ప్రపంచంలోనే లేడు. ఫాస్ట్ బాల్, ప్రమాదకరమైన బౌన్సర్లు, పిన్-బ్రేకింగ్ యార్కర్లు జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో అతిపెద్ద ఆయుధాలు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాట్స్‌మెన్‌లు జస్ప్రీత్ బుమ్రాను చూస్తే కచ్చితంగా భయపడుతుంటారు. జస్ప్రీత్ బుమ్రా ఇతర ఫాస్ట్ బౌలర్ల కంటే ఒక అడుగు ముందున్నాడు.

# నిప్పులు చెరిగిన ఆకిబ్ ఖాన్



**అనంతపురం:** ఒకవైపు టీమిండియా స్టార్ బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్.. బంగ్లాదేశ్ పని పడుతుంటే.. మరోవైపు భారత యువ బౌలర్లు ప్రతిష్టాత్మక దేశవాళి టోర్నీ దులీప్ ట్రోఫీలో దుమ్మురేపుతున్నారు. ముఖ్యంగా ఆకిబ్ ఖాన్ అనే కుర్రాడు నిప్పులు చెరుగుతున్నాడు. అతని పదునైన పేస్ చూస్తుంటే.. వామ్మో ఇతనెవరో బుమ్రాకు తమ్ముడిలా ఉన్నాడే అని అనిపిస్తోందంటూ క్రికెట్ అభిమానులు మెచ్చుకుంటున్నారు. దులీప్ ట్రోఫీలో భాగంగా.. అనంతపురంలోని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ స్టేడియంలో ఇండియా-ఏ, ఇండియా-సీ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఇండియా-ఏ తరఫున ఆడుతున్న ఆకిబ్ ఖాన్ సూపర్ బౌలింగ్‌తో అదరగొడుతున్నాడు. 20 ఏళ్ల ఈ కుర్రాడు ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందినవాడు. ఇండియా-సీ ఫస్ట్ ఇన్నింగ్స్ సమయంలో ఇన్నింగ్స్ 8వ ఓవర్ తొలి బంతికే రుతురాజ్ గైక్వాడ్‌ను అవుట్ చేశాడు ఆకిబ్ ఖాన్. వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చిన గైక్వాడ్ అవుట్ అయ్యాడు. నెక్ట్స్ బాల్‌కే రజత్ పాటిదార్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు ఆకిబ్ ఖాన్. అతని బాల్ వేగానికి వికెట్ గాల్లోకి ఎగిరిపడింది. ఆ డెలవరీకి రజత్ పాటిదార్ ఖంగుతిన్నాడు. ఆ బాల్‌ను ఆడలేక నేలపై కూర్చుండిపోయాడు. పాటిదార్ క్లీన్ బౌల్డ్ అయిన విధానం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అబ్బ ఏం తీశాడు రా బాబు వికెట్ అంటూ క్రికెట్ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. గురువారం ప్రారంభమైన మ్యాచ్‌లో ఇండియా-ఏ జట్టు తొలుత బ్యాటింగ్ చేసి.. 297 పరుగులకే ఆలౌట్ అయింది. రావత్ 124 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అలాగే ములాని 44, ఆవేష్ ఖాన్ 51 పరుగులు చేసి రాణించాడు. ఇండియా-సీ బౌలర్లలో కంబోజ్ 3, వైశాఖ్ 4, యాదవ్ 2 వికెట్లతో రాణించాడు. ఇక తొలి ఇన్నింగ్స్‌కు దిగిన ఇండియా-సీ జట్టు 23 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 85 పరుగులు చేసి బ్యాటింగ్ చేస్తోంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 17, సాయి సుదర్శన్ 17, పాటిదార్ 0, ఇషాన్ కిషన్ 5 పరుగులు చేసి అవుట్ అయ్యారు. బాబా ఇంద్రజిత్ 17, అభిషేక్ పొరెల్ 28 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..







# అందాలతో కాక రేపుతున్న నభా నటేష్

సుధీర్ బాబు హీరోగా నటించిన నన్ను దోచుకుందువటే తో హీరోయిన్ గా తెలుగులోకి అడుగు పెట్టింది నభా నటేష్. కానీ ఈ బాక్సాఫీస్ దగ్గర దారుణంగా నిరాశపరిచింది. ఆతర్వాత ఒకటి రెండు లు చేసింది. కానీ హిట్ అందుకోలేకపోయింది. ఇక 2019లో విడుదలైన ఇస్మార్ట్ శంకర్ తో హిట్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ లో తన అందంతో నటనతో ఆకట్టుకుంది ఈ బ్యూటీ. ఈ హిట్ అవ్వడంతో ఈ బ్యూటీకి వరుస అవకాశాలు క్యూ కట్టాయి. డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్ లు చేసింది. అవి అంతగా సక్సెస్ కాలేదు. ఆతర్వాత ఈ అమ్మడు ప్రమాదానికి గురయ్యింది. దాంతో లకు గ్యాప్ ఇచ్చింది. కోలుకున్న తర్వాత సోషల్ మీడియా ద్వారా అభిమానులను ఆకట్టుకుంది. ఇక రీసెంట్ గా డార్లింగ్ అనే చేసింది. కానీ ఆ అంతగా ఆకట్టుకోలేదు. ఇప్పుడు నిఖిల్ కు జోడీగా స్వయంభు చేస్తుంది. ఈ తప్ప ఇప్పుడు నభా చేతిలో కొత్త లేదు. నభా వరుస లతో బిజీ అవ్వాలని ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. కాగా సోషల్ మీడియాలో మాత్రం అందాలతో కాక రేపుతోంది.

## రిలేషన్ షిప్ గురించి నోరు విప్పని
# నాయిక అనన్య పాండే

నిన్న మొన్నటిదాకా ఆదిత్య రాయ్ కపూర్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరిగిన అనన్య పాండే.. ఇప్పుడు అతనికి కటీఫ్ చెప్పేశారు. నెక్ట్స్ సమ్ థింగ్ సమ్‌థింగ్ మొదలైందంటూ మాటలు వినిపిస్తున్నా, దాని గురించి మాత్రం గప్‌చుప్‌గానే ఉంటున్నారు. కానీ, కాబోయే వరుడు ఎలా ఉండాలనే విషయం మీద క్లారిటీ మెయిన్ అంటున్నారు ఈ బ్యూటీ. అనన్య పాండే ఇప్పుడు ప్రేమలో ఉన్నారా? లేదా? నార్త్ లో ఇదో పెద్ద డిస్కషన్. ఆ మధ్య ఆదిత్య రాయ్ కపూర్‌తో వెకేషన్లకు, పార్టీలకు యమాగా హాజరైన ఈ బ్యూటీ...ఈ మధ్య కటీఫ్ చెప్పేశారు. ఈ గ్యాప్‌లో కొత్త జోడీని వెతుక్కున్నారనే మాటలూ లేకపోలేదు. కొత్త బోయ్‌ఫ్రెండ్ సంగతి చెప్మా అంటే హుష్.. గప్‌చుప్ అంటున్నారు. కానీ, క్వాలిటీస్ లిస్టు మాత్రం ప్రిపేర్ చేసేశానని చెబుతున్నారు. ఇప్పుడున్న ట్రెండ్‌లో అమ్మాయిల మనసు, వాళ్ల కెరీర్ గోల్స్ అర్థం చేసుకుని సపోర్ట్ చేసే అబ్బాయిలు చాలా అరుదుగా కనిపిస్తున్నారన్నారు అనన్య. తన లిస్టులో ఫస్ట్ క్వాలిటీ ఇదేనని చెప్పారు. నిత్యం షూటింగులతో, పనితో అలసిపోయినప్పుడు, ఇంటికొస్తే హాయిగా మాట్లాడుతూ నవ్విస్తూ ఉండే అబ్బాయిలను ఏ అమ్మాయి మాత్రం ఇష్టపడదు చెప్పండి... అంటూ తన లిస్టులో సెకండ్ క్వాలిటీని చెప్పకనే చెప్పేశారు ఈ బ్యూటీ. సో అనన్యతో రిలేషన్‌షిప్ కంటిన్యూ కావాలంటే ఈ బేసిక్ లక్షణాలు ఉండాల్సిందే మరి..!




## ఓటిటిలోకి వచ్చేసిన మారుతీనగర్ సుబ్రమణ్యం

రావు రమేశ్ ప్రధాన పాత్రలో రూపొందిన 'మారుతీనగర్ సుబ్రమణ్యం' సినిమా నెల రోజుల్లోపే డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఇంద్రజ , అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్, అన్నపూర్ణమ్మ, ప్రవీణ్, అజయ్ ఇతర పాత్రల్లో నటించగా లక్షణ్ కార్య దర్శకత్వం వహించాడు. ప్రముఖ క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ భార్య తబిత ఈ చిత్రానికి సమర్పకురాలిగా వ్యవహరించింది. ఆగస్టు 23న థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ అద్భుతమైన టాక్‌తో మంచి విజయం సాధించింది. కథ విషయానికి వస్తే.. మారుతీనగర్‌లో నివసించే ఓ నిరుద్యోగి సుబ్రమణ్యం (రావు రమేష్). చాలా ప్రభుత్వాలకు ప్రయత్నించినా ఏది రాదు. చివరకు టీచర్ జాబ్ వచ్చినప్పటికీ అది కాస్త కోర్టులో ఉండడంతో 25 సంవత్సరాలు ఏ పనీ లేకుండా భార్య కళారాణి (ఇంద్రజ) జీతం మీద ఆధార పడుతుంటాడు. అలాంటిది సడన్‌గా ఓ రోజు అనుకోకుండా సుబ్రమణ్యం అకౌంట్‌లో రూ.10 లక్షల డబ్బు జమ కావడంతో ఎగిరి గంతేస్తారు. తొందరలో తమ జల్సాల కోసం తండ్రీ కొడుకులిద్దరు ఆ డబ్బును ఖర్చు చేస్తారు. ఈ క్రమంలో అసలు విషయం తెలిసి ఏం చేశారు, ఇంతకీ ఆ డబ్బు ఎవరిది? వారి అకౌంట్‌లో ఎందుకు పడింది, అర్జున్, కాంచనల ప్రేమ విజయవంతం అయిందా ? సుబ్రమణ్యం ప్రభుత్వ ఉద్యోగం పరిస్థితి ఏమైందన్నదే కథ.



## దేవర ప్రత్యేక షోలకు
# అనుమతి ?
### త్వరలోనే వెలువడనున్న ప్రకటన

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'దేవర'. జాన్వీకపూర్ కథానాయిక. రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ మూవీ 'దేవర: పార్ట్-1' సెప్టెంబరు 27న విడుదలకు సిద్ధమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్టీఆర్ అభిమానులకు శుభవార్త చెప్పబోతోంది. 'దేవర' స్పెషల్ షోలకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం. అగ్ర కథానాయకుల సినిమాల విడుదల సమయంలో ప్రీమి యర్ షోలను ప్రదర్శిస్తుంటారు. అంతేకాదు, మొదటి వారం టికెట్ ధరలపెంపునకు ప్రభుత్వం అనుమతి ఇస్తుం ది. 'దేవర' చిత్ర బృందం తెలంగాణ ప్రభుత్వాన్ని కలిసి స్పెషల్ షోలు, టికెట్‌ధరల పెంపునకు అనుమతివ్వాలని కోరగా, అందుకు సానుకూలంగా స్పందించినట్లు సమా చారం. ఇందుకు సంబంధించిన ప్రభుత్వం జీవోను విడుదల చేయనున్నారు. తొలిరోజు అర్ధరాత్రి 1గంట షోకు అనుమతివ్వడంతో పాటు, రోజూ ఆరు ఆటలను 14 రోజుల పాటు ప్రదర్శించేందుకు కూడా ఓకే చెప్పారట. సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 పెంపునకు అనుమతి కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుంది.

Printed, Published and Owned by **Adula Thirupathi,** Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : **TELTEL/2023/87657**